# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
24-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:184

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## నెల రోజులే.. రేవంత్‌కు కవిత డెడ్‌లైన్!

రిమ్స్ విషాదంపై కవిత తీవ్ర ఆగ్రహం.. బాధిత కుటుంబాలకు పరామర్శ

ఆసుపత్రుల బకాయిలు, గిరిజన ప్రాంతాల రోడ్లపై ప్రభుత్వానికి కీలక డిమాండ్లు

కేంద్ర నిధుల వివరాలు బయటపెట్టాలని డిమాండ్

డిమాండ్లు నెరవేరకపోతే ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు హెచ్చరిక

ఐదుగురు పసికందుల ప్రాణాలను బలిగొన్న రిమ్స్ ఘటన ఇప్పుడు రాజకీయంగా కూడా వేడి పెంచుతోంది. నవజాత శిశువుల విభాగంలో చోటుచేసుకున్న ప్రమాదంపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని నిలదీశారు.

ఆదిలాబాద్, సెప్టెంబర్ 23: ఘటనలో గాయపడిన చిన్నారుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఆసుపత్రికి వెళ్లిన ఆమె.. బాధిత కుటుంబాలతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్య వ్యవస్థలోని సమస్యలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నెల రోజుల గడువు ప్రకటించారు. రిమ్స్‌లోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్‌లో ఏసీ పేలుడు ఘటన జరగడం, దాని ప్రభావంతో పలువురు చిన్నారులు మృత్యువాత పడటం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

- మిగతా 2,3వ పేజీలో

## ఐఐటి బాంబేలో వింత పోకడ!


విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సీలింగ్ ఫ్యాన్లు తొలగింపు

వాటి స్థానంలో వాల్ మౌంటెడ్ ఫ్యాన్స్

విద్యార్థుల్లో మానసిక వ్యధను తొలగించకుండా ఇలాంటి చర్యలు ఏంటి

మేధావుల విస్మయం






## భారీ ప్రణాళికతో గులాబీ పార్టీ

పాలమూరు రైతులతో భారీ ఉద్యమ కార్యాచరణ

ముందుగానే మేల్కొంటున్న కాంగ్రెస్

బిఆర్ఎస్ కు ధీటుగా వ్యూహరచన

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

ముఖ్యంగా జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని తక్షణమే విడుదల చేయాలంటూ ఆందోళనలను తీవ్రతరం చేస్తోంది. సీఎం సొంత జిల్లాలోని రైతాంగం అసంతృప్తితో ఉండనే సంకేతాన్ని రాష్ట్రవ్యాప్తంగా పంపాలని భారత రాష్ట్ర సమితి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

**చంద్రబాబుతో పోల్చుతూ..:** ఇప్పటివరకు తెలంగాణలో నెగిటివ్ ప్రచారానికి చంద్రబాబు పేరును వాడుకున్న గులాబీ పార్టీ వ్యూహం మార్చింది. ఏపీలో చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం కు హింద్రీ నీవా ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించుకుంటే.. ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మాత్రం తన సొంత జిల్లా పాలమూరు రైతులకు సాగునీరు అందించడంలో విఫలమయ్యారంటూ ముమ్మర ప్రచారం చేస్తోంది. ఇప్పటికే ఈ అంశంపై జూరాల ప్రాజెక్టు వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. రానున్న రోజుల్లో రైతులను పెద్ద ఎత్తున సమీకరించి రేవంత్ సర్కార్ పై తీవ్ర ప్రజా వ్యతిరేకతను పెంచేలా మరో విడత ఉద్యమానికి గులాబీ పార్టీ రంగం సిద్ధం చేస్తోంది.

- మిగతా 2వ పేజీలో

తెలంగాణ రాజకీయాల్లో సీఎం రేవంత్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేగాన్ని మరోసారి ప్రదర్శిస్తున్నారు. ఆ వేగాన్ని, దూకుడును తట్టుకోలేకపోతోంది గులాబీ పార్టీ. అందుకే అత్యంత సున్నితమైన నీళ్ల సెంటిమెంటును ప్రధాన ఆయుధంగా మార్చుకోవాలని భావిస్తోంది. రేవంత్ సొంత జిల్లా అయిన పాలమూరు కేంద్రంగా రైతాంగాన్ని ఏకం చేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే వ్యూహాన్ని అమలు చేస్తోంది.



## మోడీ కొత్త వ్యూహం!

రాజకీయ పట్టు కోసం బట్టి ప్రయత్నం

రెండు రోజులపాటు కేంద్ర మంత్రులతో చింతన్ శిబిర్

2లో



## నిమజ్జన వివాదం!

హుస్సేన్ సాగర్ పరిసరాల్లో ఉద్రిక్తతలు

నిమజ్జనాలు చేయకుండా పోలీసుల గ్రిల్స్ ఏర్పాటు

తొలగిస్తున్న భాగ్యనగర్ ఉత్సవ సమితి

నక్లెస్ రోడ్డు వైపు ఓకే



## మాయావతి ఔట్!

రాజకీయ వారసుడిగా అన్న కుమారుడు

బీఎస్పీ జాతీయ సమన్వయకర్తగా ఇషాన్ ఆనంద్

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు మాయావతి. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రానికి ఆమె ముఖ్యమంత్రి అయ్యారు.. అయితే గత రెండు దశాబ్దాలుగా ఆమె పార్టీ బిఎస్పి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గట్టిగా పోరాటం చేయాలని చూస్తోంది. అందుకే పార్టీలో సమూల మార్పులు తీసుకొస్తున్నారు మాయావతి.

## మరోసారి డి లిమిటేషన్!



మహిళా బిల్లుతోపాటు నియోజకవర్గాల పునర్విభజన బిల్లు

కేంద్రం కసరత్తు మొదలు

వర్షాకాల పార్లమెంట్ సమావేశాల కొనసాగింపు అందుకే

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** మరోసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పెంపు అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లోనే నియోజకవర్గాల పునర్విభజన తో పాటు మహిళా బిల్లును పెట్టాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్షణంలో నైనా ఈ రెండు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించుకోవాలని కేంద్ర పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి గట్టి కార్యాచరణ

## వణుకుతున్న ఉత్తరాంధ్ర!



- దూసుకొస్తున్న వాయుగుండం
- ఈ అర్ధరాత్రి దాటిన తరువాత తీరం దాటే అవకాశం
- శ్రీకాకుళం జిల్లాలో అతి భారీ వర్షాలు
- జనజీవనం అస్తవ్యస్తం

**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఇది కేంద్రీకృతం అయింది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 7 కిలోమీటర్ల వేగంతో ముందుకు కదులుతోంది..

3లో

## "మీది మొత్తం 1000 అయింది..

రెండు లివర్లు ఎక్స్‌ట్రా" అనే డైలాగ్ తో వైరల్ అయిన కుమారీ ఆంటీ రోజు సంపాదన ఎంతో తెలుసా..?

కుమారి ఆంటీ రోజూ ఎంత సంపాదన? వైరల్ కాకముందు అసలు కథ వేరే!


రోజుకు రూ.20 వేల వరకు కౌంటర్.. ఖర్చులు కూడా అంతే..

వైరల్ కాకముందు రోజుకు 1,500 మంది కస్టమర్లు.. కానీ, ఇప్పుడు?

ప్రస్తుతం 7 సినిమాల్లో నటిస్తున్న కుమారి ఆంటీ

బిగ్‌బాస్ అవకాశం వస్తే ఈసారి అస్సలు వదులుకోనంటూ క్లారిటీ





## తెలంగాణలో 43 లక్షల ఓట్లు గల్లంతు!

సర్ నోటీసులకు స్పందించని వైనం

గ్రేటర్ హైదరాబాద్ లో అధికం

స్పందించకుంటే ఓటు తొలగించే ప్రమాదం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ వ్యాప్తంగా 43 లక్షల ఓట్లకు ముప్పు తొలగింపు తప్పదా? సర్ ప్రక్రియలో నోటీసులకు వారంతా స్పందించడం లేదా? అందుకే వారు ఓట్లు గల్లంతే అవకాశం ఉందా?

## ఏపీ బీజేపీకి కొత్త ఇన్చార్జ్!

మురళీధరన్ స్థానంలో అరవింద్ సింగ్

హై కమాండ్ కీలక నిర్ణయం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ పై బిజెపి హై కమాండ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. పార్టీ బలోపేతం పై ఫోకస్ చేసింది. అందులో భాగంగా ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ బీజేపీ నూతన ఇన్చార్జిగా మధ్యప్రదేశ్ కు చెందిన సీనియర్ నాయకుడు, మాజీమంత్రి అరవింద్ సింగ్ భదవురియాను నియమించింది.

2లో






# తెలంగాణలో 43 లక్షల ఓట్లు గల్లంతు!

(మొదటి పేజీ తరువాయి)

అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా సర్ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. ఇంటింటా సర్వే కూడా పూర్తి గా జరిగింది. అయితే రెండు చోట్ల ఓట్లు, చిరునామాల మార్పు, మరణించిన వారి ఓట్లకు సంబంధించి ఏకంగా 43 లక్షలు కోట్లు ఉండటం విశేషం. అయితే వారందరికీ ఎన్నికల సంఘం నోటీసులు ఇచ్చింది. కానీ వారి నుంచి ఎటువంటి స్పందన లేదు. స్పందించకపోతే మాత్రం ఓటు గల్లంతు అవుతుందని ఎన్నికల సంఘం హెచ్చరిస్తోంది.

**53% మంది నో రెస్పాన్స్..**

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సంఘం అధికారులు 43.98 లక్షల మందికి నోటీసులు పంపారు. అందులో 53 శాతం మంది గడువులోగా గుర్తింపు పత్రాలతో విచారణకు హాజరు కాలేదు. దీంతో వీరి ఓట్లు తుది ఓటర్ల జాబితాలో కొనసాగుతాయా? లేదా?



కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 92.88 లక్షల మంది ఓటర్లకు నోటీసులు రూపొందించారు. అందులో 82 లక్షల మందికి నోటీసులు అందాయి. వీరిలో 38 లక్షల మంది విచారణకు హాజరు అయ్యారు. వారిలో 27.44 లక్షల మంది అవసరమైన పత్రాలను సమర్పించి.. తమ ఓటు హక్కును కొనసాగించేందుకు ప్రక్రియను పూర్తి చేసుకున్నారు.

**కొడంగల్ లో రికార్డు స్థాయిలో..**

ప్రధాన నియోజకవర్గాల్లోనే సర్ నోటీసులకు సంబంధించి సరైన సమాధానాలు రాలేదు. ముఖ్యంగా సీఎం రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో.. సుమారు 66000 మందికి నోటీసులు జారీ అయ్యాయి. కానీ 96 శాతం మంది స్పందించలేదని సమాచారం. దీంతో ఇక్కడ రీ షెడ్యూల్ ద్వారా మరోసారి విచారణకు అవకాశం కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోను నోటీసులకు స్పందించని ఓటర్ల సంఖ్య భారీగా ఉంది. సుమారు 19.47 లక్షల మంది విచారణకు హాజరు కాలేదు. పుల్లాపూర్ లో 2.48 లక్షలు, శేరిలింగంపల్లిలో 2.10 లక్షల మంది విచారణకు హాజరు కావాల్సి ఉంది.

# నిమజ్జన వివాదం!

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ బ్యూరో:** భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం వేడుకలు ప్రారంభం అయ్యాయి. దీంతో హుస్సేన్ సాగర్ పరిసరాల్లో ఆంక్షలు కొనసాగుతుండడంతో ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. అక్కడ నిమజ్జనాలు చేయకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయడమే అందుకు కారణం. అయితే వాటిని భాగ్యనగర్ ఉత్సవ సమితి తొలగిస్తోంది. అయితే అందరూ అసలు హుస్సేన్ సాగర్లో నిమజ్జనాలు చేయడం లేదని అనుకుంటున్నారు. కానీ సాంకేతికంగా హుస్సేన్ సాగర్ లో నిమజ్జనాలు జరుగుతున్నాయి. అయితే ట్యాంక్ బండ్ ప్రధాన రోడ్డు వైపు మాత్రం అధికార యంత్రాంగం కఠినమైన ఆంక్షలు కొనసాగిస్తోంది. ట్యాంక్ బండ్ వైపు నిమజ్జనాలు అడ్డుకోవడానికి ప్రధాన కారణం తెలంగాణ హైకోర్టు, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలు.

**దశాబ్దాలుగా వాదన..**

హుస్సేన్ సాగర్ లో వినాయక నిమజ్జనోత్సవాలతో నీరు కలుషితం అవుతోంది అనేది దశాబ్దాలుగా వినిపిస్తున్న మాట. దీనిపై చాలామంది పర్యావరణవేత్తలు కోర్టులను ఆశ్రయించారు. దీనిపై న్యాయస్థానాలు విచారణ జరిపాయి. సహజ సిద్ధమైన సరస్సులను కాపాడుకోవాలని, రసాయనాలు కలిపిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను సాగర్ మధ్యలోకి నేరుగా వేయకూడదని తేల్చి చెప్పాయి. కేవలం మట్టి విగ్రహాలను లేదా సహజ రంగులు వాడిన ప్రతిమలను మాత్రమే అనుమతించాలని.. నిమజ్జనం అనంతరం వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చాయి.

**కొన్ని వెసులుబాటులతో..**

హుస్సేన్ సాగర్ లో ఒక భాగాన్ని ప్రధానంగా ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్, పివి మార్గ్ వైపు సాంకేతిక వెసులబాటుతో నిమజ్జనాలకు అనుమతి ఇచ్చారు. నెక్లెస్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ వైపు రోడ్లు వెడల్పుగా ఉండడం, భారీ హైడ్రాలిక్ క్రేన్లు నిలపడానికి తగినంత స్థలం ఉండడం, కృత్రిమ చెరువులు అందుబాటులో ఉండడంతో పాటు క్రేన్ల ద్వారా నిమజ్జనం చేసిన వెంటనే వ్యర్థాలను వెలికితీయడానికి అనువుగా ఉంటుంది. కానీ ట్యాంక్ బండ్ వైపు అలా కాదు. ఇటీవల కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు చేపట్టి ఫుట్ పాత్ లు, గ్రానైట్ టైల్స్, చారిత్రాత్మక విగ్రహాలను ఏర్పాటు చేశారు. అక్కడ భారీ క్రేన్లు నిలిపి వేలాది వాహనాలకు అనుమతి ఇస్తే ట్రాఫిక్ స్తంభించడమే కాకుండా.. నగర ప్రధాన రహదారి ధ్వంసం అవుతుందన్నది పోలీసుల వాదన.

**తరతరాలుగా సంప్రదాయం..**

హుస్సేన్ సాగర్ వద్ద పోలీసుల ఆంక్షలు పై ఆగ్రహంగా ఉంది భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి. దశాబ్దాలుగా ట్యాంక్ బండ్ ప్రధాన రహదారి మీదుగా వినాయకుల ఊరేగింపులు సాగాయని.. ఇది తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం అని వారు వాదిస్తున్నారు. ట్యాంక్ బండ్ వైపు బారికేట్లు కట్టి భక్తులను పూర్తిగా నిలువరించడం హిందూ సంప్రదా యాలను అడ్డుకోవడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయ స్థానాల ఆదేశాలను ఉల్లంఘించలేక.. అటు భక్తుల ఆగ్రహాన్ని చల్లార్చలేక ప్రతి ఆట ట్యాంక్బండ్ వేదికగా ఈ సెంటిమెంట్ వర్సెస్ లీగల్ వార్ నడుస్తూనే ఉంది.



# రేవంత్ పై నీళ్ల అస్త్రం!

## తిప్పికొట్టే పనిలో కాంగ్రెస్..

ప్రతిపక్షం నుంచి ఎదురవుతున్న ఈ అస్త్రాన్ని ముందుగానే పసిగట్టింది అధికార కాంగ్రెస్. తిప్పి కొట్టేందుకు అంతే వేగంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రచిస్తోంది. కర్ణాటకలో తమ పార్టీ ప్రభుత్వమే అధికారంలో ఉండడాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలని సీఎం రేవంత్ భావిస్తున్నారు. ఎగువన ఉన్న కర్ణాటక ప్రాజెక్టుల నుంచి కృష్ణా జలాలను విడుదల చేయించి.. జూరాలకు తగినంత ఇంట్లో పెంచడం ద్వారా పాలమూరు గొంతు తడపాలని చూస్తున్నారు. ఇందుకోసం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతో కూడిన ప్రత్యేక ప్రజాప్రతినిధుల బృందాన్ని కర్ణాటక కు పంపి.. నీటి విడుదలకు మార్గం సుగమం చేయాలని ప్రయత్నిస్తున్నారు. గులాబీ పార్టీ చేస్తున్న ఈ ప్రయత్నం రాజకీయంగా వారికి ఎంతవరకు మైలేజ్ ఇస్తుందనేది చూడాలి. ఎందుకంటే ఇప్పటివరకు గులాబీ పార్టీ సెంటిమెంట్ అస్త్రాలని అందుకుంది. ఇప్పుడు ఆ పార్టీకి నీళ్ల రాజకీయం కలిసి వస్తుందా? లేదా? అనేది చూడాలి.

# మోడీ కొత్త వ్యూహం!

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోడీ తన భవిష్యత్ రాజకీయ వ్యూహం పై గట్టి ఆలోచన చేస్తున్నారు. ఈ దేశానికి వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రి అయ్యారు. మొన్ననే గుజరాత్ సీఎంగా, ఈ దేశ ప్రధానిగా 25 సంవత్సరాల ను పూర్తి చేసుకున్న మోడీ.. తన భవిష్యత్తు రాజకీయ వ్యూహాన్ని పటిష్టంగా తీర్చిదిద్దుకునే పనిలో ఉన్నారు. అందులో భాగంగా కేంద్ర మంత్రిమండలి రెండు రోజులపాటు అత్యంత కీలకమైన మేథో మధన సదస్సు నిర్వహిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయం వేదికగా బుధవారం ఈ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. క్యాబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు పాల్గొంటున్నారు. వికసిత్ భారత్ రోడ్డు మ్యాప్ లో భాగంగా ఇప్పటివరకు సాధించిన ప్రగతిని సమీక్షించడంతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన తదుపరి సంస్కరణలు, పాలనా ప్రాధాన్యతలను ఖరారు చేయడమే ఈ సమావేశం ప్రధాన అజెండాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

**నాలుగు అంశాలపై దిశా నిర్దేశం..**

ప్రధానంగా ప్రధానమంత్రి నాలుగు కీలక అంశాలపై మంత్రులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. పథకాల అమలులో వేగం పెంచడం, మంత్రిత్వ శాఖల మధ్య అంతర్గత సమన్వయం, శాఖా పరమైన అవరోధాలు తొలగించడం, సాధారణ ప్రజలకు జీవన సౌలభ్యాన్ని మరింత మెరుగుపరచడం. మరోవైపు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్తున్నారని అంశంపై మంత్రుల కమ్యూనికేషన్ వ్యూహాలు, డిజిటల్, సోషల్ మీడియా, ప్రజా సమస్యల పరిష్కార నివేదికలపై మంత్రుల పనితీరును ప్రధాని సమీక్షించనున్నారు.

**నాలుగు గ్రూపులుగా..**

ప్రధాని మోడీ నిర్వహిస్తున్న ఈ శిబిరం కోసం కేంద్ర మంత్రులను నాలుగు ప్రధాన గ్రూపులుగా విభజించారు. హరదీప్ సింగ్ పూరి, పీయూష్ గోయల్ పంటి సీనియర్ మంత్రుల నేతృత్వంలో ఈ బృందాలు.. ప్రభుత్వ సంస్కరణలు, టెక్నాలజీ ఆధారిత పాలన, యువత భాగస్వామ్యం పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇస్తున్నాయి. స్వతంత్ర ఉద్యమం తరహాలోనే వికసిత్ భారత్ను ఒక ప్రభుత్వ కార్యక్రమంలో కాకుండా.. ప్రజా ఉద్యమంగా ఎలా మార్చాలనే దానిపై మోడీ ప్రత్యేక దృష్టి సారించారు. దేశంలో మారుతున్న జనాభా తీర్పు అనుగుణంగా సీనియర్ సిటిజన్లను మెంటార్ షిప్ కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేయడం, విశ్వవిద్యాలయాల్లోని యువతను దేశాభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానించడం వంటి చర్చలు సాగుతున్నాయి. అయితే దీనిని కేవలం సాంకేతిక పరమైన ఆలోచనతో చూడలేం. కచ్చితంగా రాజకీయ వ్యూహంలో భాగమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఐఐటి బాంబేలో వింత పోకడ!



(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థల్లో ఐఐటీ బాంబే ఒకటి. కానీ ఆ విద్యాసంస్థలో తీసుకున్న తాజా నిర్ణయం వివాదాస్పదంగా మారింది. దీనిపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. హాస్టల్ గదుల్లో సీలింగ్ ఫ్యాన్లను తొలగించి వాటి స్థానంలో గోడకు బిగించే వాల్ మౌంటెడ్ ఫ్యాన్లను ఏర్పాటు చేసి ప్రక్రియను యాజమాన్యం ప్రారంభించింది. సాధారణ పునరుద్ధరణ పనుల్లో భాగంగానే ఇలా చేస్తున్నట్లు అధికారులు సమర్థించుకుంటున్నారు. కానీ దీని వెనుక విద్యార్థుల ఆత్మహత్యల అంశం దాగివుంది. సీలింగ్ ఫ్యాన్లు ఉంటే సులువుగా విద్యార్థులు ఉరి వేసుకుంటున్నారు. దానికి అడ్డుకట్ట వేసేందుకే వాటి స్థానంలో గోడ ఫ్యాన్లను అమర్చుతున్నారు.

**కుదిపేస్తున్న ఆత్మహత్యలు..**

ఐఐటి బాంబేను ఆత్మహత్యల వివాదం కుదిపేస్తోంది. గతంలో కోటా కోచింగ్ సెంటర్లలో స్ప్రింగ్ ఫ్యాన్లు అమర్చిన రీతిలోనే.. ఇప్పుడు ఐఐటి బాంబే వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ కూడా ఫ్యాన్లపై దృష్టి సారించడం మేధావులను సైతం విస్మయం పరుస్తోంది. అయితే విద్యార్థుల మానసిక స్థితి మార్చేందుకు సరైన చర్యలు చేపట్టాలి కానీ.. హాస్టల్ గదుల్లో ఫ్యాన్లు మార్చితే సరిపోతుందా? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. దేశంలో అత్యంత కఠినమైన జేఈఈ ప్రవేశ పరీక్షను దాటుకుని.. ఎక్కడికి అడుగుపెట్టే విద్యార్థులు ఎదుర్కొనే అకడమిక్ ఒత్తిడి, వివక్ష, ఒంటరితనం లేదా కెరీర్ పరమైన ఆందోళనలను తగ్గించడంలో ఐఐటీ బాంబే యాజమాన్యం ఏ మేరకు ప్రయత్నిస్తుంది అనేది అసలు చర్చ. మానసిక ఒత్తిడి తీవ్ర స్థాయికి చేరినప్పుడు వ్యక్తి ఏ రూపంలోనైనా ప్రాణాలు తీసుకునే ప్రమాదం ఉంది. అంతే తప్ప ఫ్యాన్లు మార్చడం ద్వారా ప్రాణాలను కాపాడగలమనుకోవడం కేవలం సమస్య నుంచి పారిపోవడమే అవుతుంది.

**మూల సమస్యలు ఎన్నో..**

విద్యాసంస్థల మధ్య పెరుగుతున్న విపరీతమైన పోటీ తత్వం, నిరంతర పరీక్షల భారం, విద్యార్థుల మానసిక ఆరోగ్యం పట్ల సమాజంలో ఉన్న నిర్లక్ష్యం.. ఇలా అన్ని మూల సమస్యలే. ప్రొఫెసర్ల కఠిన నిబంధనలు, గ్రేడింగ్ విధానం, ప్లేస్మెంట్స్ వేళ పడే ఒత్తిడి ల గురించి ఓపెన్ గా మాట్లాడే వాతావరణం క్యాంపస్లలో లేకుండా పోతోంది. ప్రొఫెషనల్ కౌన్సిలర్లను అందుబాటులో ఉంచడం, విద్యార్థుల సమస్యలను కనిపెట్టి పరిష్కరించే ఒక వ్యవస్థను నిర్మించడం, సామాజిక ఆర్థిక అంతరాల వల్ల వచ్చే ఫోబియాను తొలగించడం లాంటి నిర్మాణాత్మకమైన మార్పులు పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అవి చేయకుండా కేవలం సీలింగ్ ఫ్యాన్లు మాత్రాన ఎటువంటి ఫలితం ఉండదు అనేది విశ్లేషకుల మాట.

# మరోసారి డి లిమిటేషన్!

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. అందులో భాగంగానే వర్షాకాలం పార్లమెంటు సమావేశాలు ముగించకుండా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాజకీయ అనుకూల పరిస్థితులు ఉండడంతో కేంద్ర పెద్దలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**మొన్ననే తిరస్కరణ..**

గత ఏప్రిల్ లో నియోజకవర్గాల పునర్విభజన తో పాటు మహిళా బిల్లును పార్లమెంటులో పెట్టారు కేంద్ర పెద్దలు. ముందుగా మహిళా రిజర్వేషన్ బిల్లును పెట్టగా తిరస్కరణకు గురైంది. గతంలో ఈ బిల్లు ప్రవేశపెట్టామని.. మరోసారి ఆమోదించే ఛాన్స్ లేదని కాంగ్రెస్ తో పాటు విపక్షాలు వ్యతిరేకించాయి. రాజ్యాంగ సవరణ బిల్లు కావడంతో సభలో మూడింట రెండో వంతు ఆమోదం అవసరం. కానీ మెజారిటీకి కూత వేటు దూరంలో మహిళా బిల్లు ఆమోదం నోచుకోలేదు. ఈ తరుణంలో తిరస్కరణకు గురి కావడంతో.. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును కూడా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. అయితే ఈ రెండు బిల్లుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించింది. ఇప్పుడు సానుకూల పరిస్థితి ఏర్పడడంతో ఆ రెండు బిల్లుల ఆమోదానికి పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

**కేవలం ఆ కారణంతోనే..**

ప్రస్తుతం వినాయక నవరాత్రులు జరుగుతున్నాయి. ఈ సమయంలో కూడా పార్లమెంటు వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం అధికారికంగా ముగించకపోవడం వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లుతోపాటు డీ లిమిటేషన్ బిల్లు కోసమే సమావేశాలను కొనసాగిస్తున్నట్లు స్పష్టమవుతుంది. అక్టోబర్ 12 నుంచి 15వ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అదే సమయంలో సంఖ్యాపరంగానూ జాగ్రత్త పడుతోంది కేంద్ర ప్రభుత్వం. తృణముల్ కాంగ్రెస్, శివసేన యు బి టి, ఆమ్ ఆద్మీ పార్టీ చీలిక ఎంపి ల తో పాటు డీఎంకే నుంచి మద్దతు లభిస్తుందని బిజెపి లెక్కలు వేస్తోంది. అందులో భాగంగా కేంద్ర క్యాబినెట్ ప్రక్షాళనకు కసరత్తు కొనసాగుతోంది. కేంద్ర క్యాబినెట్లో డీఎంకే చేరే అవకాశం ఉందని బిజెపి వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గాల పునర్విభజన జరిపి ఎన్నికలకు వెళ్లాలన్నది కేంద్ర ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది.

**పెరగనున్న నియోజకవర్గాలు..**

మరోవైపు నియోజకవర్గాల పునర్విభజన అంశంతో తెలుగు రాష్ట్రాల్లో మరోసారి పెద్ద ఎత్తున చర్చ ప్రారంభం అయింది. 50% ఫార్ములాను అనుసరిస్తే ఇప్పుడు ఉన్న నియోజకవర్గాలకు.. మరో 50% పెరుగుతాయని అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మరో 80 స్థానాలు పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. 25 పార్లమెంట్ స్థానాలకు గాను 13 సీట్లు పెరిగే అవకాశం ఉంది. తెలంగాణలో 117 అసెంబ్లీ సీట్లకు గాను 60 వరకు పెరుగుతాయి. 17 పార్లమెంట్ సీట్లకు గాను మరో ఎనిమిది తోడయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే ఆశావహులకు ఇదో బంపర్ ఆఫర్.

# ఏపీ బీజేపీకి కొత్త ఇన్చార్జ్!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు ఈ బాధ్యతలను కేంద్ర మాజీ మంత్రి మురళీధరన్ చూసేవారు. సహాయ ఇంచార్జ్ గా సునీల్ దేవదర్ సుదీర్ఘకాలం కొనసాగుతూ వచ్చారు. అయితే ఇప్పుడు కొత్త ఇన్చార్జిగా అరవింద్ సింగ్ ను రంగంలోకి దించింది బిజెపి అధిష్టానం.

**కార్యక్రమాల స్పీడ్ పెంచాలని..**

టిడిపి కూటమి ప్రభుత్వంలో బిజెపి కీలక భాగస్వామిగా ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ 8 అసెంబ్లీ స్థానాలతో పాటు మూడు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించింది. అయితే మిగతా రెండు పార్టీలతో పోల్చుకుంటే జనసేన కార్యక్రమాలు, కార్యకలాపాలు తక్కువగా ఉన్నాయి. అందుకే హై కమాండ్ మరింత దూకుడు పెంచాలని నిర్ణయించింది. అందుకే కొత్త ఇన్చార్జ్ ను రంగంలోకి దించింది. కొత్త ఇన్చార్జిగా నియమితులైన అరవింద్ సింగ్ భారతీయ జనతా పార్టీలో అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన కరుడుగట్టిన ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన నాయకుడు. మధ్యప్రదేశ్లోని చంబల్ ప్రాంతానికి చెందిన బింధు జిల్లా ఆతేర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రివర్గంలో సభ్యుడిగా కూడా ఉండేవారు. ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. పార్టీ సంస్థాగత వ్యవహారాలు, బూత్ స్థాయి నెట్వర్క్ నిర్మాణం, ఎన్నికల మేనేజ్మెంట్లో అపారమైన అనుభవం ఆయన సొంతం.

**కేరళ బిజెపి పై ఫోకస్..**

మరోవైపు మురళీధరన్ మార్పు వెనుక పెద్ద వ్యూహమే ఉంది. ఆయన కేరళ రాజకీయాలపై పూర్తి దృష్టి పెట్టాల్సి రావడం.. జాతీయస్థాయిలో పలు రాష్ట్రాల ఇన్చార్జిలను ప్రక్షాళన చేయాలని ఆలోచనతోనే హాయ్ కమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఏపీలో టిడిపి కూటమిగా ఉంటూనే.. బిజెపి సొంతంగా ఎదగాలని భావిస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీని బలమైన శక్తిగా మార్చాలని చూస్తోంది. అందులో భాగంగానే ఈ నూతన నియామకం అంటూ తెలుస్తోంది.




# మాయావతి ఔట్!

పార్టీ సంస్థాగత నిర్మాణంలో వీళ్ళకి మార్పులు చేపడుతున్నారు. అందులో భాగంగా ఇషాన్ ఆనంద్ ను పార్టీ జాతీయ సమన్వయకర్తగా నియమించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపేందుకు.. క్షేత్రస్థాయిలో బలోపేతం కావడానికి ఈ నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది. లక్నోలో నిర్వహించిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం సందర్భంగా మాయావతి ఈ కీలక ప్రకటన చేశారు.

**అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో..**

వచ్చే ఏడాది ఉత్తరాఖండ్ తో పాటు ఉత్తరప్రదేశ్ కు ఎన్నికలు జరగనున్నాయి. కీలకమైన పంజాబ్ కు త్వరలో ఎన్నిక జరగనుంది. ఈ మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని మాయావతి ప్రకటన చేశారు. ఆ దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇసాన్ ఆనంద్ స్వయాన మాయావతి తమ్ముడు, బీఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు ఆనంద్ కుమార్ తనయుడు. ఆనంద్ కుమార్ కు ఇద్దరు కుమారులు. ఆకాష్, కిసాన్ లు కొంతకాలంగా మాయావతి తో కలిసి పలు కార్యక్రమాల్లో కనిపిస్తూ వచ్చారు. పార్టీ అంతర్గత సమావేశాలు, చిలక విధాన నిర్ణయాలు చర్చల్లో చురుగ్గా పాలుపంచుకుంటూ



వస్తున్నారు. ఇప్పుడు అధికారికంగా జాతీయస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడంతో పార్టీలో ఇషాన్ ప్రాధాన్యత ఒక్కసారిగా పెరిగింది. భవిష్యత్తులో మాయావతి తర్వాత స్థానంలో నిలిచి పార్టీ వ్యవహారాలను పూర్తిగా నడిపించేందుకు ఆయనకు అవకాశం లభించింది.

**ఆకాష్ ఆనందును తొలగించి..**

వాస్తవానికి ఇషాన్ ఆనంద్ కంటే ముందు ఆయన సోదరుడు ఆకాష్ ఆనంద్ డిఎస్పి జాతీయ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టారు. కానీ ఈ నెల మూడున ఆయనను జాతీయ సమన్వయకర్త పదవి నుంచి మాయావతి తొలగించారు. ఆకాష్ ఆనంద్ రాజకీయంగా మరింత పరిణితి సాధించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అంతటితో ఆగకుండా ఈ నెల 10న ఆయనను పార్టీ నుంచి సాగనంపారు. ఆకాష్ ఆనంద్ దూరం కావడానికి కుటుంబ వ్యవహారాలు కారణమని తెలుస్తోంది. మొత్తానికైతే మాయావతి తన రాజకీయ వారసుని ప్రకటించడం మాత్రం సంచలనంగా మారింది.

**సుదీర్ఘ నేపథ్యం..**

మాయావతి 1984లో కాన్సిరాం నేతృత్వంలోని బహుజన్ సమాజ్వాది పార్టీలో చేరారు. 1985లో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 1987లో రెండోసారి పోటీ చేసి కూడా ఓటమి చవిచూశారు. 1989లో ఉత్తరప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. మండలిలో అడుగుపెట్టారు. 1995లో కాన్సీరామ్ అనారోగ్యానికి గురవడంతో డీఎస్పీ అధ్యక్ష పదవి చేపట్టారు. 1998, 1999, 2004లో మూడుసార్లు లోక్సభకు, మరో మూడు సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1995లో నాలుగు నెలల పాటు, 1997లో 6 నెలల పాటు, 2002 నుంచి 2003 వరకు 17 నెలలు, 2007 నుంచి 2012 వరకు మొత్తం నాలుగు సార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు.

## ఒక్క మినిట్స్ బుక్‌తో ఇంత రచ్చా?
## జానీ మాస్టర్ భార్యకు వరుస షాకులు!

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** ఒక్క మినిట్స్ బుక్.. రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టిందా? టాలీవుడ్ డ్యాన్సర్స్ అసోసియేషన్‌లో మొదలైన వివాదం ఇప్పుడు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. తనపై మహిళా డ్యాన్సర్లు దాడి చేశారంటూ జానీ మాస్టర్ భార్య సుమలత ఫిర్యాదు చేయడం ఒకవైపు.. అదే సమయంలో అసోసియేషన్ అధ్యక్ష పదవిని ఆమె కోల్పోవడం మరోవైపు చర్చనీయాంశంగా మారింది. అసలు ఈ గొడవకు కారణమేంటి? సుమలతకు అంతమంది ఎందుకు దూరమయ్యారు? ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో ఏం జరుగుతుందనే ఆసక్తి నెలకొంది. టాలీవుడ్ డ్యాన్సర్స్ అసోసియేషన్‌లో కొంతకాలంగా కొనసాగుతున్న విభేదాలు ఇప్పుడు మరో కీలక మలుపు తీసుకున్నాయి. ఒకవైపు తనపై దాడి జరిగిందంటూ జానీ మాస్టర్ భార్య సుమలత పోలీసులను ఆశ్రయించగా.. మరోవైపు ఆమె అధ్యక్షతన ఉన్న అసోసియేషన్ కార్యవర్గాన్నే ఫిల్మ్ ఫెడరేషన్ రద్దు చేసింది. దీంతో ఒకే సమయంలో రెండు పరిణామాలు చోటుచేసుకోవడం సినీ వర్గాల్లో చర్చకు దారితీసింది. బుధవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సుమలత.. కొందరు మహిళా డ్యాన్సర్లు తనపై దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్‌కు చెందిన మహిళా డ్యాన్సర్లు ఈ ఘటనలో ఉన్నారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. దీనిపై పోలీసులు వివరాలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నారు.

**మినిట్స్ బుక్ దగ్గరే మొదలైన గొడవ?**

ఈ వివాదానికి అసలు కారణం డ్యాన్సర్స్ అసోసియేషన్ మినిట్స్ బుక్ అని తెలుస్తోంది. సంఘానికి సంబంధించిన ఆ పుస్తకం విషయంలో రెండు వర్గాల మధ్య భిన్నాభిప్రాయాలు ఏర్పడ్డాయి. సుమలత తన వద్దకు మినిట్స్ బుక్‌ను తీసుకెళ్లేందుకు ప్రయత్నించారని, తాము అడ్డుకున్నామని ప్రత్యర్థి వర్గం చెబుతోంది. అయితే తనపై దాడి జరిగిందన్నది సుమలత ఆరోపణ. దీంతో ఒకే ఘటనపై రెండు వర్గాల నుంచి వేర్వేరు వాదనలు వినిపిస్తున్నాయి. అసలు అక్కడ ఏం జరిగిందనే విషయాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు.

## నెల రోజులే.. రేవంత్‌కు కవిత డెడ్‌లైన్!

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘటన వెనుక ప్రభుత్వ వైద్య వ్యవస్థలోని నిర్లక్ష్యమే కారణమని కవిత ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు, నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

**బాధితులను కలిసిన కవిత**

ప్రమాదం తర్వాత ఆదిలాబాద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను కవిత పరామర్శించారు. తల్లిదండ్రులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల కుటుంబాల బాధను తెలుసుకున్న అనంతరం ఆమె ప్రభుత్వ తీరుపై ప్రశ్నలు సంధించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నట్లు గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయాన్ని కవిత ప్రస్తావించారు. ఇంతటి విషాద ఘటన జరిగినప్పటికీ ముఖ్యమంత్రి బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు సమయం కేటాయించకపోవడం సరికాదని ఆమె వ్యాఖ్యానించారు.

**150 ఏసీలు.. కానీ మెకానిక్ లేరా?**

రిమ్స్ ఆసుపత్రిలో సుమారు 150 ఏసీలు ఉన్నప్పటికీ వాటి నిర్వహణకు ఒక్క మెకానిక్ కూడా లేకపోవడం ఎలా సాధ్యమని కవిత ప్రశ్నించారు. వైద్య పరికరాలు, విద్యుత్ వ్యవస్థలు, శీతలీకరణ పరికరాల నిర్వహణలో నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. ఆసుపత్రిలో సాంకేతిక సిబ్బంది కొరత ఉంటే అత్యవసర విభాగాల్లో పనిచేసే పరికరాల భద్రతపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య రంగానికి సంబంధించి ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులపైనా కవిత ప్రశ్నలు లేవనెత్తారు. ఆరోగ్యశ్రీ కింద హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన సుమారు రూ.500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు అందకపోవడం వల్ల సేవల నిర్వహణపై ప్రభావం పడుతోందని విమర్శించారు.

**రేవంత్ సర్కార్‌కు మూడు ప్రధాన డిమాండ్లు**

ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ కవిత మూడు కీలక అంశాలను ముందుకు తెచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అదే సమయంలో గిరిజన గూడేలకు సరైన రహదారి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఇక కేంద్రం నుంచి తెలంగాణకు వస్తున్న నిధులు, వాటి వినియోగానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ప్రభుత్వం నెల రోజుల్లో స్పష్టమైన చర్యలు తీసుకోవాలని గడువు విధించారు.

**నెలలో మార్పు లేకపోతే..**

తాను ప్రస్తావించిన సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే తదుపరి కార్యాచరణ మరింత తీవ్రంగా ఉంటుందని కవిత హెచ్చరించారు. ఆసుపత్రులకు అవసరమైన నిధులు విడుదల చేయకపోతే ఆదివాసీలను కలుపుకుని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. రిమ్స్ ఘటనతో ఇప్పటికే ఆసుపత్రుల భద్రత, నిర్వహణ, వైద్య సదుపాయాలపై ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో కవిత విధించిన నెల రోజుల గడువు ఇప్పుడు ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడిని పెంచే అంశంగా మారింది. ప్రభుత్వం ఈ డిమాండ్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# "మీది మొత్తం 1000 అయింది..

హైదరాబాద్, సెప్టెంబర్ 23: ఒకప్పుడు సోషల్ మీడియాలో ఒక్క డైలాగ్‌తో ఊహించని స్థాయిలో ఫేమస్ అయిన కుమారి ఆంటీ.. ఇప్పుడు తన వ్యాపారం, సంపాదన, సినిమాలు, వ్యక్తిగత ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ముఖ్యంగా తాను వైరల్ అయిన తర్వాతే వ్యాపారం పెరిగిందని చాలామంది అనుకుంటారని.. కానీ వాస్తవానికి అంతకుముందే తన హోటల్‌కు భారీగా కస్టమర్లు వచ్చేవారని ఆమె చెప్పడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కుమారి ఆంటీ పేరును సోషల్ మీడియాకు పరిచయం చేసింది ఆమె చెప్పిన "మీది మొత్తం 1000 అయింది.. రెండు లివర్లు ఎక్స్‌ట్రా" అనే మాట. ఆ ఒక్క వీడియోతో ఆమె పేరు ఒక్కసారిగా వైరల్ అయింది. ఆ తర్వాత సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు చాలామంది ఆమె హోటల్ గురించి తెలుసుకున్నారు. అయితే వైరల్ కావడానికి ముందు రోజువారీ వ్యాపారం మరింత జోరుగా ఉండేదని ఆమె తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

**రోజుకు 20 వేల వరకు.. కానీ చేతిలో మిగిలేది?**

తన హోటల్‌లో రోజుకు సుమారు రూ.20 వేల వరకు కౌంటర్ వస్తుందని కుమారి ఆంటీ వెల్లడించారు. అయితే వచ్చిన మొత్తం అంతా లాభం కాదని చెప్పారు. వంట సరుకుల ధరలు భారీగా పెరగడంతో ఆదాయానికి తగ్గట్టుగానే వ్యయాలు కూడా పెరిగిపోయాయని వివరించారు. గతంలో కిలో చికెన్ రూ.140 వరకు ఉండేదని.. ప్రస్తుతం దాని ధర దాదాపు రూ.300కు చేరిందని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా గతంలో రూ.1,000కు లభించిన బియ్యం బస్తా ఇప్పుడు రూ.1,800 వరకు పెరిగిందని తెలిపారు. దీంతో రోజువారీగా వచ్చే ఆదాయం, వ్యాపార నిర్వహణకు అయ్యే ఖర్చులు దాదాపు సమానంగా ఉంటున్నాయని చెప్పారు.

**వైరల్ కాకముందే 1,500 మంది కస్టమర్లు!**

కుమారి ఆంటీ చెప్పిన మరో విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పేరు రాకముందు తన హోటల్‌కు రోజుకు దాదాపు 1,500 మంది వరకు కస్టమర్లు వచ్చేవారని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఆ సంఖ్య సుమారు 1,000కు తగ్గిందని చెప్పారు. తన హోటల్ దగ్గర రద్దీ ఎక్కువగా ఉంటుందనే ప్రచారం జరగడంతో సాధారణ కస్టమర్లు రావడానికి కొంత వెనుకాడుతున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. అంటే సోషల్ మీడియా ఫేమ్ పెరిగినప్పటికీ.. అది వ్యాపారానికి ప్రతిసారీ నేరుగా లాభం తీసుకురాదన్న విషయాన్ని ఆమె మాటలు సూచిస్తున్నాయి.

**రూ.50 కూలీ నుంచి హైదరాబాద్‌లో సొంత హోటల్ వరకు..**

కుమారి ఆంటీ తన జీవిత ప్రయాణాన్ని కూడా గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌కు రాకముందు సొంత గ్రామంలో వ్యవసాయ పనులకు వెళ్లేవారని తెలిపారు. అప్పట్లో రోజుకు కేవలం రూ.50 కూలీ వచ్చేదని చెప్పారు. జీవితంలో ఏదైనా సాధించాలనే పట్టుదలతో 2011లో హైదరాబాద్‌కు వచ్చినట్లు వెల్లడించారు. ఆ తర్వాత సొంతంగా హోటల్ ప్రారంభించి క్రమంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. చిన్న స్థాయి నుంచి మొదలైన తన ప్రయాణం సోషల్ మీడియా వైరల్‌తో మరో మలుపు తిరిగిందని ఆమె వివరించారు.

**"రేవంత్ రెడ్డి నాకు దేవుడితో సమానం"**

తన హోటల్‌ను తొలగించే పరిస్థితి ఏర్పడిన సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు అండగా నిలిచారని కుమారి ఆంటీ చెప్పారు. ఆ క్లిష్ట సమయంలో ఆయన చేసిన సహాయాన్ని ఆమె ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు. రేవంత్ రెడ్డిని తన దృష్టిలో దేవుడిగా భావిస్తానని.. ఆయన మనసున్న మారాజు అంటూ భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఎదురైన ఆ కష్ట సమయంలో ఆయన జోక్యం చేసుకోవడం తనకు ఎంతో మద్దతుగా నిలిచిందని ఆమె చెప్పుకొచ్చారు.

**ఇప్పుడు ఏకంగా 7 సినిమాల్లో!**

సోషల్ మీడియా ద్వారా వచ్చిన గుర్తింపును కుమారి ఆంటీ మరో రంగంలోనూ ఉపయోగించుకుంటున్నారు. ప్రస్తుతం ఏడు సినిమాల్లో చిన్నచిన్న పాత్రలు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అభిమానులు, ప్రేక్షకులు ఇచ్చిన ఆదరణతోనే సినిమాల్లో నటించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇక గతంలో తనకు బిగ్‌బాస్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చినప్పటికీ తాను వెళ్లలేదని చెప్పారు. అయితే మరోసారి అవకాశం వస్తే మాత్రం ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోనని స్పష్టం చేశారు. ఒక సాధారణ హోటల్ నడుపుకుంటూ జీవనం సాగించిన కుమారి ఆంటీ.. ఒక్క వైరల్ వీడియోతో తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు వ్యాపారంతో పాటు సినిమాల్లోనూ కనిపిస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. రోజుకు రూ.20 వేల వరకు వచ్చే కౌంటర్ నుంచి ఏడు సినిమాల్లో అవకాశాల వరకు సాగిన ఆమె కథ.. సోషల్ మీడియా ఒక సాధారణ వ్యక్తి జీవితాన్ని ఎంతలా మార్చగలదో చెప్పే ఆసక్తికర ఉదాహరణగా నిలుస్తోంది.

# వణుకుతున్న ఉత్తరాంధ్ర!

**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఇది కేంద్రీకృతం అయింది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 7 కిలోమీటర్ల వేగంతో ముందుకు కదులుతోంది.. ప్రస్తుతం ఈ తీవ్రవాయుగుండం గోపాల్ పూర్కు 150 కిలోమీటర్లు, కళింగ పట్నానికి 100 కిలోమీటర్లు, ఒడిస్సా లోని పూరికి 220 కిలోమీటర్లు, విశాఖకు 180 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయి ఉంది. ఈరోజు రాత్రి కి తీవ్ర వాయుగుండంగా మారి.. విశాఖ- గోపాల్ పూర్ మధ్య తీరాలను దాటి అవకాశం ఉంది. ఈ ప్రభావంతో గురువారం ఉత్తరాంధ్రలో విస్తారంగా వర్షాలు పడతాయి. అతి భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉంది.

**రైల్వే సర్వీసులు రద్దు..:** మరోవైపు ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు నేపథ్యంలో కేంద్ర రైల్వే శాఖ అప్రమత్తం అయింది. కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ నుంచి కిరోండాల్ వెళ్లే రైలును రద్దు చేసింది. అలాగే గురువారం కిరోండాల్ నుంచి రావాల్సిన రైలును సైతం రద్దు చేసింది. రైలు ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని అధికారులు సూచించారు. కాగా తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కుండపోతగా వర్షం పడుతోంది. ఎడతెరిపి లేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.

**ఏపీ ప్రభుత్వం అలెర్ట్ :** ఈనెల 26 వరకు భారీ వర్షాల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల యంత్రాంగాలకు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఎటువంటి విపత్కర పరిస్థితి నైనా ఎదుర్కొనేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. ఉత్తరాంధ్రలో భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష చేశారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు కూలిన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. తీవ్ర వాయుగుండం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్ర తనయ నదులకు భారీగా వరద నీరు చేరుతోంది. జిల్లాలో 11 తీర ప్రాంతాల్లో సముద్రంలో రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. మరోవైపు శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్లో అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు అత్యవసర వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఉద్యోగులకు డబుల్ గుడ్‌న్యూస్..
## రెండు డీఏలకు సర్కార్ ఓకే!

**అక్టోబర్ జీతంతోనే తొలి డీఏ.. ఉద్యోగుల ఖాతాల్లో అదనపు ప్రయోజనం**

**ఉగాది వేళ మరో డీఏ.. రెండు విడతల్లో డీఏ చెల్లింపులు**

**సీఎస్‌తో ఉద్యోగ సంఘాల భేటీలో కీలక నిర్ణయం**

**డీఏలకు గ్రీన్‌సిగ్నల్.. పీఆర్సీపై మాత్రం సస్పెన్స్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** జీతం పెంపు కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం ఒకేసారి రెండు తీపి కబుర్లు చెప్పింది. చాలాకాలంగా నిలిచిపోయిన కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుని.. రెండు డీఏలను మంజూరు చేసేందుకు అంగీకరించింది. దీంతో ఉద్యోగుల ఎదురుచూపులకు తెరపడినట్లైంది. అయితే ఇదే సమయంలో మరో కీలక అంశంపై మాత్రం ఉత్కంఠ కొనసాగుతోంది. ఉద్యోగ సంఘాలు గట్టిగా కోరుతున్న పీఆర్సీపై ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**అక్టోబర్ జీతంతో తొలి డీఏ:** డీఏ కోసం ఉద్యోగులు కొంతకాలంగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై జరిగిన చర్చలో డీఏ అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. అనంతరం రెండు డీఏలను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఇందులో మొదటి డీఏను అక్టోబర్ నెల జీతంతో కలిపి చెల్లించాలని నిర్ణయించింది. అంటే అక్టోబర్ వేతనం అందుకునే సమయంలోనే ఉద్యోగులకు తొలి డీఏ ప్రయోజనం అందనుంది. దీంతో పెండింగ్ డీఏ కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులకు తక్షణ ఊరట దక్కనుంది.

**ఉగాది నాటికి రెండో డీఏ:** మరో డీఏను ఎప్పుడు ఇస్తారన్న దానిపైనా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఉగాది పండుగ సందర్భంగా రెండో డీఏను విడుదల చేసేందుకు అంగీకరించింది. దీంతో ఉద్యోగులకు రెండు దశల్లో కరవు భత్యం అందనుంది. ఒకటి అక్టోబర్ వేతనంతో, మరొకటి ఉగాది సందర్భంగా రావడంతో ఉద్యోగులకు అదనపు ఆర్థిక ప్రయోజనం లభించనుంది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలపై ప్రభుత్వం స్పందించడంతో ఉద్యోగ సంఘాల్లోనూ ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

**అసలు ట్విస్ట్ ఇక్కడే.. పీఆర్సీపై నో క్లారిటీ:** డీఏ విషయంలో సర్కారు నిర్ణయం తీసుకున్నప్పటికీ ఉద్యోగులు మరో ప్రధాన డిమాండ్ చేస్తున్న పీఆర్సీ అంశంపై మాత్రం స్పష్టత రాలేదు. వేతన సవరణ కోసం పీఆర్సీని అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. అయితే తాజా సమావేశంలో ప్రభుత్వం డీఏలపై మాత్రమే నిర్ణయం తీసుకుని, పీఆర్సీపై మాత్రం ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయలేదు. దీంతో రెండు డీఏలు వస్తున్నాయన్న ఆనందం ఒకవైపు ఉంటే.. పీఆర్సీ ఎప్పుడు అమల్లోకి వస్తుందన్న ప్రశ్న మరోవైపు ఉద్యోగులను వెంటాడుతోంది. డీఏలపై నిర్ణయం వెలువడిన నేపథ్యంలో పీఆర్సీపై కూడా ప్రభుత్వం త్వరలో ఏదైనా ప్రకటన చేస్తుందా అనే ఆసక్తి నెలకొంది.

# అత్యంత వైభవంగా నిమజ్జన శోభాయాత్ర

- గోదావరి తీరానికి తరలిన గణనాథులు
- మార్మోగిన 'జై బోలో గణేశ్' మహా రాజ్ కి 'జై నినాదాలు
- హాజరైన మంత్రి వివేక్ వెంకటస్వామి
- పటిష్ఠ బందోబస్తు మధ్య ప్రశాంతంగా సాగిన వేడుకలు





**రామకృష్ణాపూర్, సెప్టెంబరు 23 (క్రైమ్ మిర్రర్):** పట్టణంలో తొమ్మిది రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం వైభవంగా ముగిసాయి. నిత్యం పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జనోత్సవాన్ని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. కాలనీలు, ప్రధాన కూడళ్లలోని మండపాల నుంచి విగ్రహాలను విద్యుత్తు దీపాలు, రంగురంగుల పూలతో అలంకరించిన వాహనాల్లో నిమజ్జనానికి తరలించారు. డప్పుల మోతలు, డీజే చప్పుళ్లు, భక్తుల జయజయధ్వానాలతో పురవీధులు మార్మోగాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, యువతులు కోలాటాలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. 'జై బోలో గణేశ్ మహారాజ్ కీ జై', 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు చేసిన నినాదాలతో ప్రధాన రహదారులు హోరెత్తాయి.

**రాజీవ్ చౌక్ వద్ద సందడి**

రాజీవ్ చౌక్ వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై శ్రీమహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. వాతావరణ మార్పుల వల్ల వర్షపాతం తగ్గి నీటి లభ్యతపై ప్రభావం పడుతోందని, ప్రజలంతా నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. జీవో 76పై ఉన్న న్యాయపరమైన అంశాల పరిష్కారం, నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీపై ముఖ్యమంత్రితో మాట్లాడినట్లు తెలిపారు. సబ్‌కమిటీలోనూ దీనిపై చర్చించామని, త్వరలోనే స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయించి అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చారు. శోభాయాత్రకు తరలివచ్చిన గణేష్ విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు,అధికారులు స్వాగతం పలికారు. గణనాథుడికి పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు.అనంతరం నిమజ్జనం నిమిత్తం గోదావరి నదీ తీరానికి తరలించారు.

**డ్రోన్లతో పర్యవేక్షణ:** నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా ముగిసేలా పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో మందమర్రి సీఐ పర్ష రమేష్, స్థానిక ఎస్సై జాడి శ్రీధర్ నేతృత్వంలో సిబ్బంది విధులను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా డ్రోన్ కెమెరాల సహాయంతో శోభాయాత్ర మార్గాలను ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ , చైర్ పర్సన్ డాక్టర్ సంధ్యారాణి, రాజా రమేష్ దంపతులు, వైస్ పర్సన్ మిట్టపల్లి సరిత,శ్రీనివాస్ దంపతులు, డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ నాయకులు పెద్దపల్లి ఉప్పులయ్య, గాండ్ల సమ్మయ్య, పల్లె రాజు, ఆరుముళ్ళ పోశం, రామడుగు లక్ష్మణ్, పలిగిరి కనకరాజు, బత్తుల శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రులు పూజలు అందుకున్న గణేష్ డు

### నిమజ్జనానికి ఘనంగా బయలుదేరిన గణనాథుడు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం కేంద్రంలోని గుర్రంపూడ్ రోడ్డు లో ఎస్ సి కాలనీ నిలబెట్టినటువంటి వినాయక విగ్రహం నవరాత్రి ఉత్సవాల వేడుకల్లో ప్రతిరోజు భక్తులు భక్తితో పూజలు పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాలలో భక్తులు భక్తితో పూజలు అందుకున్నగణేష్ ని బుధవారం నిమజ్జనం సందర్భంగా పూజలు పురస్కారాలు, అన్నదానం, కార్యక్రమాలు నిర్వహించి చేసి సాయంత్రం ఎంతో అట్టహాసంగా డిజె సాంగ్స్ ఉత్సాహభరితంగా డాన్సతో కోలాటం బృందం పాటలు పాడుతూ కోలళ్లు వేస్తూ, డ్యాన్స్ లు చేస్తూ మహిళలు యువకులు ఎంతో ఉత్సాహభరితంగ పురవీధులలో నిమజ్జనం శోభ యాత్ర చేశారు.

## హైదర్‌గూడ ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ లడ్డూను రూ.1.20 లక్షలకు కైవసం చేసుకున్న నారగూడెం శ్రీరాంరెడ్డి





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తోమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న హైదర్‌గూడ ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ గణనాథుడి లడ్డూ వేలం మంగళవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. హైందవనగర్‌కు చెందిన నారగూడెం శ్రీరాంరెడ్డి గణనాథుడి లడ్డూను రూ. 1,20,000లకు దక్కించుకున్నాడు. హోరాహోరిగా సాగిన లడ్డూ వేలంలో వినాయకుడి లడ్డూను కైవసం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరంప్రతిష్టించిన మట్టి వినాయకుడిని అక్కడే నీటితో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పత్తికుంటకు చేరుకున్న గాయత్రీ స్కూల్ గణనాథుడికి ఘన స్వాగతం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తొమ్మిది రోజుల పాటు నిర్విఘ్నంగా పూజలందుకున్న గణనాథుడిని పదో రోజు నిమజ్జనం కోసం పత్తికుంటకు తీసుకువచ్చారు. శివరాంపల్లిలోని గాయత్రీ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణతో గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా గాయత్రీ స్కూల్ విద్యార్థులు, నిర్వాహకులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో పాటు సతీసమేతంగా, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి వేషధారణలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు, స్థానికులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు.పత్తికుంటకు గణనాథుడిని తీసుకువచ్చిన గాయత్రీ స్కూల్ యాజమాన్యానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తరఫున రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై. శ్రీధర్, డివిజన్ కన్వీనర్ జి. బాబురావు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, ఆదిలాబాద్ సెకండ్ బెటాలియన్ నుంచి బందోబస్తు విధులకు వచ్చిన అడిషనల్ కమిషనర్ జయప్రకాశ్ నారాయణ్, జీహెచ్ఎంసీ సిబ్బంది సైతం గాయత్రీ స్కూల్ యాజమాన్యానికి స్వాగతం పలికారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులు శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనేలా భద్రతా చర్యలు చేపట్టారు.

## రికార్డు స్థాయిలో రూ. 2,02,000 పలికిన మార్కండేయ స్వామివారి లడ్డూ ప్రసాదం!

### ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసిన వేలం పాట

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న పద్మశాలిపురం వాసులు



**గండిపేట్ (క్రైమ్ మిర్రర్):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీ సీతారామ శివ మార్కండేయ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం ఉదయం నుంచే ఆధ్యాత్మిక శోభ సంతరించు కుంది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణపతి హోమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. అనంతరం అందరూ ఎంతగానో ఆసక్తిగా ఎదురుచూసిన స్వామివారి మహా దివ్య ప్రసాదమైన 'లడ్డూ వేలం పాట'ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. విఘ్నేశ్వరుని లడ్డూ ప్రసాదం ఇంట ఉంటే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయన్న నమ్మకంతో దాన్ని దక్కించుకునేందుకు భక్తులు, యువకులు తీవ్ర స్థాయిలో పోటీ పడ్డారు. పోటాపోటీగా, ఎంతో ఉత్కంఠభరితంగా సాగిన ఈ వేలంలో చివరకు స్వామివారి భక్తుడు మాసున్న వెంకటేష్ ఏకంగా రూ. 2,02,000/- (రెండు లక్షల రెండు వేల రూపాయలు) అత్యధిక ధర పాడి లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. భారీ ధరకు స్వామివారి లడ్డూను కైవసం చేసుకున్న మాసున్న వెంకటేష్‌ను, ఆయన కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. డప్పు వాయిద్యాలు, "గణపతి బప్పా మోరియా" నినాదాలతో మండప ప్రాంగణమంతా మార్మోగింది. స్వామివారి చేతుల మీదుగా లడ్డూను వెంకటేష్ కుటుంబానికి అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని కృప, మార్కండేయ స్వామివారి ఆశీస్సులతో ఈ సంవత్సరం గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దైవకార్యాలలో పద్మశాలిపురం వాసులు చూపిస్తున్న ఐక్యత ఎంతో అభినందనీ యమని కొనియాడారు. ఈ మహా వేడుకలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు మరియు కాలనీ భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## అగ్రి వర్సిటీలో నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ప్రత్యేక హరితహారం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్‌లో నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ప్రత్యేక హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అగ్రోఫారెస్ట్రీ వ్యవసాయ క్షేత్రంలో వివిధ అటవీ జాతులకు చెందిన అరుదైన 400 మొక్కలను నాటారు. గత రెండు సంవత్సరాలుగా నిర్మాణ్ సంస్థ సహకారంతో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సుమారు 2,000 అరుదైన అటవీ మొక్కలను నాటినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా ఔషధ మొక్కల వనం, పండ్ల తోటలు, సహజ రంగు మొక్కల వనం, మిశ్రమ అటవీ జాతుల వనం, మహాగని వనం, శ్రీగంధం వనం తదితరాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విశ్వవిద్యాలయ పరిసరాల్లో గత కొంతకాలంగా పచ్చదనం తగ్గుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. హెచ్ఎండీఏ, వివిధ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థల సహకారంతో అరుదైన అటవీ మొక్కలను పెద్ద ఎత్తున నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీజేటీఏయూ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం. బలరాం, సహజ వనరులు మరియు పర్యావరణ కేంద్రం సంచాలకులు డాక్టర్ వి. రాములు, ఫ్లట్టర్ జనరల్ మేనేజర్ సీమ పద్మన్, నిర్మాణ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ అనురాధ పుల్ల, అటవీ వ్యవసాయ విభాగం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఏ.వి. రామాంజనేయులు, డాక్టర్ డి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. నిర్మాణ్ సంస్థ తరఫున తిరుపతి, సూర్య, నిఖిల్, రంజిత్‌తో పాటు ఫ్లట్టర్ సంస్థకు చెందిన సుమారు 100 మంది ఉద్యోగులు మొక్కలు నాటే కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మొత్తంగా సుమారు 150 మంది ఈ హరితహారం కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అరుదైన అటవీ జాతుల మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు విద్యార్థులు, పరిశోధకులకు పచ్చదనం, జీవ వైవిధ్యంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

## రూ.2,01,001కు మైలార్‌దేవ్‌పల్లి గ్రామ వినాయకుడి లడ్డూ వేలం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి గ్రామ వినాయకుడి లడ్డూ వేలం ఈ ఏడాది భక్తుల సందడి మధ్య ఉత్సాహంగా జరిగింది. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ముగ్గురు భక్తులు పోటీపడ్డారు. తీవ్ర పోటీ అనంతరం రూ. 2,01,001 (రెండు లక్షల ఒక వేయి ఒక రూపాయి)లకు మహేష్ (రాహుల్) గణనాథుని లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూను దక్కించుకున్న మహేష్ (రాహుల్) కుటుంబంపై వినాయకుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు ఆకాంక్షించారు. వేలం కార్యక్రమంలో భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుని లడ్డూను దక్కించుకునేందుకు జరిగిన పోటీని ఆసక్తిగా తిలకించారు. లడ్డూ వేలంతో మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో పండుగ సందడి నెలకొంది. ఈ కార్యక్రమాన్ని బలరామకృష్ణ భక్త భజన మండలి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని



# తహసీల్దార్ పేరు చెప్పి అక్రమ వసూళ్లు..!

- డాక్యుమెంట్ రైటర్ తీరుపై ప్రజలు ఆగ్రహం.
- డీల్ కుదరకపోతే రిజిస్ట్రేషన్ ఆలస్యం చేస్తున్నారంటూ ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యం. .
- కార్యాలయంలో అసలేం జరుగుతోంది..? సమగ్ర విచారణ చేయాలి..
- ఎమ్మార్పిఎస్ మాజీ మండల అధ్యక్షులు
- కావాలి శ్రీశైలం డిమాండ్.






**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):** రంగారెడ్డి జిల్లా అమనగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఓ డాక్యుమెంట్ రైటర్ వ్యవహారశైలిపై మండల ప్రజల నుంచి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది పేర్లు ఉపయోగిస్తూ భూముల రిజిస్ట్రేషన్, సాధా బైనామా, ఇతర భూ సంబంధిత పనుల కోసం వచ్చే అర్జీదారుల నుంచి అదనపు గా డబ్బులు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని ఎమ్మార్పిఎస్ మాజీ మండల అధ్యక్షులు కావాలి శ్రీశైలం అన్నారు. మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ స్థానికుల ఆరోపణల ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం అర్జీదారులను వివిధ కారణాలతో కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని, సంబంధిత డాక్యుమెంట్ రైటర్‌తో డీల్ కుదిరితేనే పని సజావుగా జరుగుతుందని ప్రజలు అధికారుల తిరుపై ఆరోపణలు మండి పడుతున్నారని అన్నాడు. మరో వ్యక్తి ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకునేందుకు ప్రయత్నించినా, అనవసరంగా జాప్యం చేసి చివరకు అదే డాక్యుమెంట్ రైటర్‌తో వ్యవహారం కుదిరిన తర్వాతే పని ముందుకు సాగుతున్నట్లు కొందరు అర్జీదారులు ఆరోపిస్తున్నరాని ఆయన అన్నారు. అదేవిధంగా సాధా బైనామా, భూ రికార్డులకు సంబంధించిన చిన్నచిన్న సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజల వద్ద కూడా తానే అధికారులతో మాట్లాడి పని చేయిస్తానంటూ డబ్బులు తీసుకుంటున్నారని గత ఆరు నెలల నుండి పలు మార్లు ఉన్నత అధికారుల దుష్టి కీ తీసుక పోయిన తీరు మార్చుకోవడం లేదని తహసీల్దార్ పై మండిపడ్డాడు. ప్రతి రోజు రిజిస్ట్రేషన్, డాక్యుమెంట్ కీ ముడుపులు చెల్లియాల్సిందే లేదంటే ఏదో ఒక కోర్రి పెట్టి ఇబ్బందులకు గురిచేసి తర్వాత పైసలు దండుకుంటున్నారు. తమ సొంతం పనుల కోసం కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే విధంగా తహసీల్దార్ కార్యాలయం లో అక్రమలు కొనసాగితే ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చెపడుతామణి తెలిపారు.

**వాట్సాప్ చాట్, నగదు లావాదేవీలపై విచారణ జరపాలి.**

కార్యాలయ సిబ్బందితో సంబంధిత డాక్యుమెంట్ రైటర్‌కు వాట్సాప్ చాటింగ్‌లు, ఫోన్‌పే తదితర లావాదేవీలను పరిశీలిస్తే అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కొందరు మండల ప్రజలు పేర్కొంటున్నారు. అలాగే అధికారుల పేర్లు ఉపయోగించి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.మరోవైపు, సదరు డాక్యుమెంట్ రైటర్ ద్వారా అధికారులకు ప్రతిరోజూ డబ్బులు చేరుతున్నాయనే ప్రచారం వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఆరోపణల వాస్తవాలను అధికారులు విచారణ ద్వారా తేల్చాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

**అధికారుల స్పందనపై ఆసక్తి**

తహసీల్దార్ కార్యాలయంలో సామాన్య ప్రజల పనులు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరిగేలా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు. డాక్యుమెంట్ రైటర్‌పై వచ్చిన ఆరోపణలు, అధికారుల పేర్లు ఉపయోగించి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇదిలా ఉండగా అమనగల్ మండలంలో తహసీల్దార్ భూమి కొనుగోలు వ్యవహారానికి సంబంధించినా మరిన్ని ఆధారాలతో మరో కథనాన్ని త్వరలో మీ ముందుకు.



## బాలాపూర్ గణనాధుని దర్శించుకున్న కేటీఆర్

### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి : కేటీఆర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రసిద్ధ బాలాపూర్ మహా గణనాథుని దర్శించుకున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు. బాలాపూర్ మహా గణనాథుని దర్శించుకోవడానికి మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో విచ్చేసిన కేటీఆర్ కు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణనాథునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు కేటీఆర్ ను శాలువాతో సత్కరించి గణనాథుని మహా ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, గణనాథుని ఆశీస్సులతో అన్ని విఘ్నాలు తొలగిపోయి తెలంగాణ రాష్ట్రంలో తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని గణనాథుని ప్రార్థించానని తెలిపారు.

## శివాజీనగర్‌లో వైభవంగా వినాయకచవితి వేడుకలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23:** జీహెచ్ఎంసీ తొర్రూరు డివిజన్ పరిధి కమ్మగూడ శివాజీ నగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. శివాజీనగర్ ఫేజ్-2లో నెలకొల్పిన గణనాథుడి లడ్డూను వేలంపాటలో రూ.1,06,666కు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ కొశికె ఐలయ్య , సంపూర్ణ దంపతులు దక్కించుకున్నారు. రమావత్ గోవర్ధన్ కవిత దంపతులు రూ.33,500కు కలశాన్ని దక్కించుకున్నారు. స్వామివారి హుండీని సిలివేరు యాదగిరి మధులిక దంపతులు రూ.18,100కు చేజిక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లలో కేటీఆర్‌కు ఘన స్వాగతం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల మీదుగా బాలాపూర్ గణనాథుడిని దర్శించుకునేందుకు వెళున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కేటీఆర్ ప్రస్తుతం సిరిసిల్ల ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్‌కు స్వాగతం పలికారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో కార్యకర్తలు కరతాళధ్వనులతో కేటీఆర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేటీఆర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. కేటీఆర్ కూడా నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల్లో సందడి నెలకొంది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కేటీఆర్ తమ ప్రాంతం మీదుగా వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కొనసాగిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్, ముకిత్ చందా, పి. ధర్మారెడ్డి, లక్ష్మీరాజ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్, మైసిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శివ ముదిరాజ్, కొంపల్లి జగదీష్ నేత, శేఖర్, గంజి రాజు నేత, అనిల్, సంతు గౌడ్, రాజేష్ యాదవ్, కార్మిక విభాగం శ్రీను, అప్ప, ప్రవీణ్, యాదయ్య, సునీల్, ప్రసన్న, పుష్ప, వెంకటరమణ, మల్లేష్ నేత, భాస్కర్ నేత, చిరంజీవి, సురేష్, చిన్న, శ్రీనాథ్, మహేష్, కాంతు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కేటీఆర్‌కు స్వాగతం పలికారు.



## వట్టినాగులపల్లి జై భవాని గణనాధుడి లడ్డూ రూ.3 లక్షలకు కైవసం చేసుకున్న కుమార్‌యాదవ్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వట్టినాగులపల్లి గ్రామంలో జైభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి లడ్డూ వేలం పాట ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రాంతానికి చెందిన కుమార్‌యాదవ్ గణనాధుడి లడ్డూను మూడు లక్షలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కుమార్‌యాదవ్‌ను శాలువాలతో సత్కరించి పూజలందుకు గణనాధుడి లడ్డూను ఆయనకు అందజేశారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి. ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595


## వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి అంటూ తల్లిదండ్రుల ఆరోపణ






**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్‌గూడలో విషాద ఘటన చోటుచేసుకుంది. మూడు రోజుల పసికందు మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పసికందు మృతికి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. వివరాల ప్రకారం.. చిన్నారి జన్మించిన మరుసటి రోజే తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో హైదర్‌గూడలోని పెరల్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయితే చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది సరైన వైద్యం అందించలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. మూడు రోజుల పాటు సరైన చికిత్స అందించకుండా కాలయాపన చేశారని పేర్కొన్నారు. చిన్నారి పరిస్థితి మరింత విషమించి అపస్మారక స్థితిలోకి వెళ్లిన అనంతరం చివరి క్షణాల్లో హైదరాబాద్‌లోని అంకురా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే అక్కడికి చేరుకున్న కొద్దిసేపటికే చిన్నారి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. పసికందు మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు కూడా అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పెరల్ ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేశారు. చిన్నారి మృతికి కారణమైన వారందరిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

## రూ.1,01,000కు గణనాథుని లడ్డూ.. దక్కించుకున్న వర్కల శ్రీరాములు కుటుంబం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ పరిధిలోని మధురానగర్ పోచమ్మ గుడి సమీపంలో శ్రీ లంబోదర అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. 2010 సంవత్సరం నుంచి ప్రతి ఏటా ఇక్కడ వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన గణనాథుని లడ్డూ వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేలంలో రూ.1,01,000కు అయ్యప్ప స్వామి శంషాబాద్ టెంపుల్ మాజీ ఉపాధ్యక్షులు వర్కల శ్రీరాములు నేత, కుటుంబం గణనాథుని లడ్డూను దక్కించుకుంది. వర్కల శ్రీరాములు దంపతులతో పాటు కుటుంబ సభ్యులు వేలం పాటలో పాల్గొని లడ్డూను సొంతం చేసుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం తమ కుటుంబానికి ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. గణనాథుని ఆశీస్సులు తమ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. లడ్డూ వేలం సందర్భంగా మధురానగర్‌లో సందడి నెలకొంది. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలం పాటను ఆసక్తిగా తిలకించారు. శ్రీ లంబోదర అసోసియేషన్ నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.

# భక్తిమార్గంలో యువత ఆదర్శంగా నిలవాలి

### కైలాస్‌హిల్స్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు...భారీగా పాల్గొన్న భక్తులు

### దాదాపు వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం

### స్పష్టం చేసిన వినాయక మండప నిర్వాహకులు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** యువత భక్తిమార్గంలో పయనిస్తూ తెలుగు సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడేందుకు కృషి చేయాలని కైలాస్‌హిల్స్ కాలనీ పెద్దలు పిలుపునిచ్చారు. కైలాస్‌హిల్స్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు వాసల సాయి తేజ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాసాల సాయితేజ ఆధ్వర్యంలో గత తొమ్మిదేళ్లుగా కైలాస్‌హిల్స్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మందికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ చిన్న వయసులోనే భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న సాయితేజ, ఆయన బృందాన్ని శ్రావణ్ కుమార్, వాసాల కార్తీక్ తేజ్, ప్రవీణ్ రెడ్డి, రాకేష్, నవీన్, చిన్న రోహిత్, సాయి ప్రసాద్, సాయి చోటు, మనీ పండు అభినందించారు. యువత భక్తిమార్గంలో ముందుకు సాగడంతో పాటు మన సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించేలా కృషి చేయాలని కోరారు. యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.కైలాష్ హిల్స్ కాలనీ మాజీ అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ యువతకు భక్తి, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సాయి తేజ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు తోటి మిత్రులకు ఇక్కడికి విచ్చేసిన సీనియర్ జర్నలిస్టులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, కాలనీవాసులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.



## టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై సమీక్ష

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** టీబీ (క్షయవ్యాధి) నిర్మూలన లక్ష్యంగా చేపడుతున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై రాజేంద్రనగర్ జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మోహి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో టీబీ నియంత్రణ, గుర్తింపు, చికిత్స, బాధితులకు అందుతున్న వైద్య సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్యశాఖకు చెందిన వైద్యులు, సూపర్‌వైజర్లు కార్యక్రమంలో పాల్గొని టీబీ కేసుల గుర్తింపు, చికిత్సా ప్రక్రియ, రోగుల ఆరోగ్య పరిస్థితిపై వివరాలను సమర్పించారు. టీబీ బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో పాటు, వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. టీబీ రహిత భారత్ లక్ష్య సాధనకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, డిటిసిఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ రాకేష్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సత్య, డిపిపిఎం విల్సన్, విజయ్ కుమార్, రహీం, నరేష్ కుమార్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డు శ్రీమన్నారాయణ కాలనీలో ఘనంగా గణేష్ నిమజ్జనం





**కోదాడ, సెప్టెంబర్ 23 (క్రైమ్ మిర్రర్):** 21వ వార్డు శ్రీమన్నారాయణ కాలనీలో గణేష్ నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా యువత, మహిళలు, చిన్నారులు ఉల్లాసంగా, ఉత్సాహంగా డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. భక్తిగీతాలు, నృత్యాలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలోబచ్చు సైదారావు, వి శ్రీనివాస్ రెడ్డి,, విశ్వనాదుల సతీష్,ఎం రంగారావు శ్రీనివాసరావు,మల్లం రమేష్, వేమూరి సతీష్,, మార్కపుడి రామకృష్ణ,బాదే రామలింగయ్య, చల్లా ప్రవీణ్,ఆవుల శివప్రసాద్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# అంజనీపుత్ర ఆధ్వర్యంలో వైభవంగా మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు

### వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న సతీష్ భవానీ దంపతులు..

### ఘనంగా సత్కరించిన చైర్మన్ గుర్రాల శ్రీధర్



**మంచిర్యాల, సెప్టెంబరు 23 (క్రైమ్ మిర్రర్ ):** పట్టణంలోని చున్నంబట్టివాడ 100 ఫీట్ రోడ్డులో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా కామాఖ్యా దేవాలయం చైర్మన్, శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి ఉపాసకులు సతీష్ భవానీ దంపతులు బుధవారం వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గురుపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సమాజ సేవే భగవంతుడికి సేవ**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.సమాజ సేవ ప్రాధాన్యాన్ని వివరిస్తూ శ్రీకృష్ణుడు--అర్జునుడి పౌరాణిక ఘట్టాన్ని ఆయన గుర్తుచేశారు. ఆకలితో ఉన్న పేదవారికి అన్నం పెట్టడం గొప్ప సేవ అని శ్రీకృష్ణుడు పేర్కొన్నట్లుగా వివరించారు. పదిమందికి సహాయం చేసే గుణం కలిగినవారే భగవంతుడికి ప్రీతిపాత్రులని తెలిపారు. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. సాధారణ స్థాయి నుంచి ప్రారంభమైన అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ నేడు ఎంతో విస్తరించి మహోన్నత శక్తిగా ఎదగడం అభినందనీయమన్నారు. వరసిద్ధి వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

**సతీష్ భవానీ దంపతులకు సత్కారం**

అనంతరం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ సతీష్ భవానీ దంపతులను ఘనంగా సత్కరించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం వారి పాదపూజ నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు.కార్యక్రమం అనంతరం సతీష్ భవానీ స్వామీజీ భక్తులకు దివ్య ప్రవచనం అందించారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.కార్యక్రమంలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# జీపీఆర్ హౌసింగ్ సొసైటీ బాధితులకు న్యాయం చేయాలి

### ప్లాట్ల యజమానులను ముంచే కుట్ర జరుగుతోందని ఆరోపణ

### తెరవెనుక రాజకీయ పెద్దల హస్తం ఉందంటున్న బాధితులు


### తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల ధర్నా



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 23: జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సభ్యుల సమస్యలను పరిష్కరించి తమ ప్లాట్లను తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బాధితులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా ప్లాట్ల కోసం డబ్బులు చెల్లించి ఎదురుచూస్తున్న తమకు న్యాయం చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీపీఆర్ హౌసింగ్ సొసైటీలో ప్లాట్లు కొనుగోలు చేసిన సభ్యుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపించారు. "కష్టార్జిత డబ్బు చెల్లించి ప్లాట్లు తీసుకుంటే.. వాటి కోసం ఇన్నేళ్లు ఎందుకు ఎదురుచూడాలి?" అంటూ ప్రశ్నించారు. తమకు తెలియకుండా ప్లాట్ల విషయంలో కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని, "తెరవెనుక రాజకీయ పెద్దల హస్తం లేకపోతే ఇలాంటి పరిణామాలు ఎలా జరుగుతున్నాయి?" అని అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక నిర్ధారణ కావాల్సి ఉంది.సమస్య పరిష్కారం కోసం అధికారులను పలుమార్లు కలిసినా స్పష్టమైన సమాధానం లభించలేదని బాధితులు తెలిపారు. "బాధితుల గోడు అధికారులకు వినిపించడంలేదా?", "ఏళ్ల తరబడి కాలయాపనకు బాధ్యత ఎవరిది?" అంటూ అధికారుల తీరుపై ప్రశ్నలు సంధించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి తగిన స్పందన లేకపోవడంతోనే ధర్నాకు దిగాల్సి వచ్చిందన్నారు.తమ కష్టార్జిత సొమ్మును ప్లాట్ల కోసం పెట్టుబడిగా పెట్టామని, ఇప్పుడు వాటిపై హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్లాట్ల యాజమాన్య హక్కులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలి" అని డిమాండ్ చేశారు. "రికార్డులు పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయి" అని పేర్కొన్నారు. జీపీఆర్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన రికార్డులు, భూమి వివరాలు, ప్లాట్ల యాజమాన్య హక్కులు, గత లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. "తమకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదు" అని బాధితులు స్పష్టం చేశారు. అవసరమైతే ఉన్నతాధికారులను ఆశ్రయించి చట్టపరమైన మార్గాల్లోనూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# దుర్గానగర్‌లో వినాయకుడికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్‌లో బంగారు మైసమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేకు మండప నిర్వాహకులు, కాలనీ వాసులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు ఎన్,. ధనంజయ, సానెం జీవన్ గౌడ్, జె. మహేష్ గౌడ్, కళ్లెం లక్ష్మారెడ్డి, యంజాల శేఖర్ నేత, జగదీష్, సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె. ఆనంద్ గౌడ్, జె. సత్యానందం గౌడ్, జె. సాయికిరణ్, శ్రీ సాయి గౌడ్, ప్రభానందం గౌడ్, చందు, రాఘవేంద్ర గౌడ్, మిట్టు, తేజు, రిత్విక్ గౌడ్, బాల్ రెడ్డి, మారయ్య, అక్కెం కృష్ణ యాదవ్, జి. వీరస్వామి, జి. కృష్ణ యాదవ్, కళ్యాణ్, టి. బల్‌రాజ్ గౌడ్, సిరిగల సాయి రోహిత్ గౌడ్, మధు, హరీష్ గౌడ్, తాళ్ల గౌతం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ సురక్ష సంకల్ప్‌లో ఆహార భద్రతపై అవగాహన

## పండుగ వేళ ఆహార నాణ్యతపై అప్రమత్తంగా ఉండాలి

### 72 అడుగుల పర్యావరణహిత గణనాథుని దర్శించిన ఉన్నతాధికారులు

### ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం: సీపీ బి. సుమతి

**ఎల్బీనగర్, సెప్టెంబర్ 23(క్రైమ్ మిర్రర్):** గణేష్ సురక్ష సంకల్ప్2026లో భాగంగా ప్రజల్లో భద్రతా అవగాహనతో పాటు ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణం కోసం వివిధ సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి తెలిపారు. ఇందులో భాగంగా చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 72 అడుగుల పర్యావరణహిత గణేశుని బుధవారం రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ఐఏఎస్, ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ బి. సుమతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు తీసుకునే ఆహారమే వారి ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని సీపీ బి. సుమతి పేర్కొన్నారు. ఆహారంలో నాణ్యత లోపం, కల్తీ, అపరిశుభ్రతవంటి అంశాలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందన్నారు.

**పండుగ వేళ మరింత జాగ్రత్త**

పండుగల సమయంలో స్వీట్లు, పానీయాలు, ప్రసాదాలు, ఇతర ఆహార పదార్థాల వినియోగం పెరుగుతుందని, ఈ నేపథ్యంలో నాణ్యత,పరిశుభ్రత విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సీపీసూచించారు. కల్తీ ఆహారం, నాణ్యత లేని ముడి పదార్థాల వినియోగం, అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఆహార తయారీ, సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయకపోవడం, గడువు ముగిసిన పదార్థాల వినియోగం ఆరోగ్యానికి హానికరమని వివరించారు.




**లేబులింగ్ పరిశీలించాలి**

ఆహార పదార్థాలను కొనుగోలు చేసేసమయంలో తయారీ తేదీ, గడువుతేదీ, ప్యాకేజింగ్, నాణ్యత ప్రమాణాలు, లేబులింగ్ వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని ప్రజలకు సూచించారు. ఆహారాన్ని తయారు చేసే వారు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు.

**ప్రసాదం.. అన్నదానంలోనూ నాణ్యతే కీలకం**

గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు అందించే ప్రసాదాలు, అన్నదానం, తాగునీరు తదితరాల్లో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలను పాటించడం నిర్వాహకుల సామాజిక బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. అనుమానాస్పదమైన లేదా నాణ్యత లేని ఆహార పదార్థాల వినియోగానికి ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు.

**భద్రతతో పాటు సామాజిక బాధ్యత**

గణేష్ సురక్ష సంకల్ప్--2026 ద్వారా నేరాల నియంత్రణతో పాటు మహిళల భద్రత, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, రోడ్డు భద్రత, ఆహార భద్రత, సైబర్ నేరాలపై ప్రజలను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీ బి. సుమతి తెలిపారు.

**పర్యావరణహిత గణేష్ ఉత్సవాలకు అభినందన**

72 అడుగుల పర్యావరణహిత గణేశుని దర్శించిన స్టేట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ నిర్వాహకులను అభినందించారు. పండుగలను భక్తి, ఆనందంతో నిర్వహించడంతోపాటు ప్రజారోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఎల్బీనగర్ డివిజన్ డీసీపీ బి. అనురాధ, ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, ఎల్బీనగర్ ఏసీపీ రవీందర్ రెడ్డి, చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కే. సైదులు, ఎస్సైలు శివ, నాగ ప్రసాద్, మధు, మల్కాజిగిరి కమిషనరేట్ నుంచి ఎంపికైన సహచరులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా మైలారం ప్రదీప్ కుమార్ నియామకం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మైలారం ప్రదీప్ కుమార్ (టక్కు)ను రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రదీప్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ప్రదీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, రామేశ్వరం నరసింహ, ఖానాపూర్ మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, తోల్కటే కృష్ణ, బలరామ్, బుడాల అరుణ్ ముదిరాజ్, నరేందర్, అభిలాష్ తదితరులు పాల్గొని ప్రదీప్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మణికొండలో వినాయక మండపాల వద్ద ముత్యాల తాళంబ్రాల పంపిణీ



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మణికొండ డివిజన్‌లోని పలు వినాయక మండపాల వద్ద భక్తులకు భద్రాచలం సీతారాముల కళ్యాణం ముత్యాల తాళంబ్రాలను పంపిణీ చేశారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి మంచి స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త, మీడియా అండ్ కమ్యూనికేషన్స్ వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో భద్రాచలం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన శ్రీ సీతారాముల కళ్యాణం ముత్యాల తాళంబ్రాలను మణికొండలోని పలు కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తులకు అందజేశారు. బిగోనియా గేటెడ్ కమ్యూనిటీ, పంచవటి కాలనీ, హుడా కాలనీ, ఎంప్లాయీస్ కాలనీ, చైతన్య కాలనీ తదితర ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించి భక్తులకు తాళంబ్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినాల్లో భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడంతో పాటు శ్రీ సీతారాముల కళ్యాణం ముత్యాల తాళంబ్రాలను అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలతో కలిసి పండుగలను జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ముత్యాల తాళంబ్రాలను అందుకున్న భక్తులు వాసిరెడ్డి నరేష్‌ను అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మణికొండలోని వివిధ వినాయక మండపాల వద్ద భక్తులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఆయనకు నిర్వాహకులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.2.01 లక్షలకు లడ్డూ.. దక్కించుకున్న ఫ్రెండ్స్ గ్రూప్





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలోని ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలు, ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన గణనాథుని లడ్డూ వేలం కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. లడ్డూ వేలంలో ఫ్రెండ్స్ గ్రూప్‌కు చెందిన 11 మంది సభ్యులు సంయుక్తంగా పాల్గొని రూ. 2,01,000లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు భక్తిశ్రద్ధలతో లడ్డూను స్వీకరించారు. వేలంలో లడ్డూను దక్కించుకున్న ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు సమ్మిరెడ్డి శశిధర్ రెడ్డి, మైలిక కీర్తి యాదవ్, కట్టెగమ్ముల శ్రీనివాస్ (అత్తాపూర్), నవారు మహేందర్ రెడ్డి, ముద్దం రంజీత్ రెడ్డి, అక్కెం రవీందర్ యాదవ్, పిశాటి నరేందర్ రెడ్డి, తుమ్మల నవీన్ రెడ్డి (హెచ్‌బీ కాలనీ), మొగులపల్లి సిద్ధు రెడ్డి (శంషాబాద్), గుర్రం సాయి కిరణ్ రెడ్డి (గుర్రంగూడ), నవారు దీపక్ రెడ్డి ఉన్నారు. అదే కార్యక్రమంలో భక్తుల కోసం రూ. 100 లక్కీ కూపన్ డ్రా నిర్వహించారు. డ్రాలో నవారు శ్రీ బ్రహ్మిణి రెడ్డి విజేతగా నిలిచారు. దీంతో లక్కీ డ్రా ద్వారా మరో లడ్డూను ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ కమిటీ అధ్యక్షులు శ్రీ అక్కెం కృష్ణ యాదవ్ హాజరయ్యారు. ముఖ్య అతిథులు వేలంలో దక్కించుకున్న లడ్డూను, లక్కీ డ్రాలో గెలుచుకున్న మరో లడ్డూను సంబంధిత విజేతలకు అందజేశారు. ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, యువత పాల్గొన్నారు. లడ్డూ వేలం, లక్కీ డ్రాతో ప్రగతి కాలనీలో పండుగ సందడి నెలకొంది.



## యాచారంలో ఘనంగా 11వ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

### ప్రజలకు ఆయుర్వేదంపై విస్తృత అవగాహన కల్పించాలి: అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** రంగారెడ్డి జిల్లా యాచారం సిహెచ్ సి పరిధిలోని ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలో 11వ ఆయుర్వేద దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.. ప్రాచీన వైద్య విధానమైన ఆయుర్వేదం ఎంతో విశిష్టమైనదని అన్నారు. ఆయుర్వేదం ద్వారా ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఆయుర్వేద వైద్య విధానాన్ని మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఈ ఏడాది "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం" అనే థీమ్‌తో ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయుర్వేద వైద్య విధానం ప్రాధాన్యతను ప్రజలకు వివరించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణలో దాని ఉపయోగాలపై అవగాహన పెంచాలని సూచించారు. అనంతరం ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీకి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందనలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధిలోని శాంతినగర్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ పరిచయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ అధ్యక్షుడు సాయి రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీ మల్లేష్, ట్రెజరర్ రాజి రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి అభినందనలు స్వీకరించారు. నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి, శాంతినగర్ కాలనీ అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేతో చర్చించినట్లు సమాచారం. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ మల్రెడ్డి రాజి రెడ్డితో పాటు శాంతినగర్ కాలనీకి చెందిన పలువురు నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

## జనసేన తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్ గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** జనసేన పార్టీ తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్ గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు. గతంలో ఉన్న కమిటీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తూ 10 మంది సభ్యులతో సవరించిన జాయినింగ్ కమిటీకి కన్వీనర్ గా ఆయన వ్యవహరిస్తారని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రకటించింది. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అలాగే రాబోయే ఎలక్షన్లలో జనసేన పార్టీ జెండాను ఎగురవేస్తామని దిమా వ్యక్తం చేశారు.



# జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మణికొండ క్రీడాకారిణి భావన

### జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మణికొండ క్రీడాకారిణి

### తెలంగాణ సీనియర్ మహిళా జట్టుకు భావన ఎంపిక

### గతంలో 'స్టార్ ఆఫ్ ఇండియా' అవార్డు సాధించిన క్రీడాకారిణి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండకు చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కుమారి భావన జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ సీనియర్ మహిళా జట్టుకు ఎంపికైంది. ఈ నెల 18 నుంచి 23వ తేదీ వరకు బాలనగర్‌లోని హెచ్ఏఎల్ ప్రాంగణంలో నిర్వహించిన బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబరిచి తుది జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకుంది. శిక్షణ శిబిరంలో నిర్వహించిన ఎంపిక ప్రక్రియ అనంతరం జాతీయ స్థాయి మహిళా జట్టును ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ శ్రీ ఎం. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భావన గతంలోనూ జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని 'స్టార్ ఆఫ్ ఇండియా' అవార్డును సాధించడం విశేషం. ఆమె తండ్రి సీతారామయ్య కూడా జాతీయ స్థాయి క్రీడాకారుడు కావడం మరో ప్రత్యేకత.



**శ్రీకాళహస్తిలో జాతీయ పోటీలు..**

ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు శ్రీకాళహస్తిలో నిర్వహించనున్న 72వ జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఎంపికైన సీనియర్ మహిళా జట్టు తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనుంది.

**అసోసియేషన్ సభ్యుల అభినందనలు..**

భావన జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావడంపై మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ నవీన్ కుమార్, సలహాదారు అందె లక్ష్మణరావు, జనరల్ సెక్రటరీ వి. శ్రీనివాసరావుతో పాటు సభ్యులు హరినాథ్ రెడ్డి, సాయిరాం ప్రసాద్, శాస్త్రి, రాంరెడ్డి, శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. భావనను అభినందించి, జాతీయ స్థాయి పోటీల్లో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భావన తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, తనకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపింది. తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం

### బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కానుగుల కన్యాకుమారి జోగయ్య రూ.5 వేల సహాయం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన దండుగుల నారయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల కన్యాకుమారి జోగయ్య బుధవారం ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న జోగయ్య మృతుని కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మాజీ సర్పంచ్ గుడ్డేటి ప్రభాకర్, వార్డు సభ్యులు శేఖర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, జంగాచారి, గోపాల్‌చారి, వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారంలో గ్రాండ్‌గా వినాయక నిమజ్జనం..!!

### భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడికి ఘన వీడ్కోలు

### నవ దుర్గా ఫిల్లింగ్ స్టేషన్ వద్ద సందడిగా నిమజ్జన వేడుకలు

### డప్పుల మోతలు, యువత నృత్యాలతో మార్మోగిన సూరారం



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. డప్పుల మోతలు, భక్తి గీతాలు, నినాదాలతో నిమజ్జన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

**నవ దుర్గా ఫిల్లింగ్ స్టేషన్ వద్ద ప్రత్యేక సందడి**

సూరారం గ్రామంలోని నవ దుర్గా ఫిల్లింగ్ స్టేషన్ వద్ద వినాయక నిమజ్జన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిత్రబృందం ఆధ్వర్యంలో భక్తులు, యువకులు ఉత్సాహంగా పాల్గొని గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. భారీగా తరలివచ్చిన భక్తులతో పరిసర ప్రాంతం సందడిగా మారింది.

**భక్తి, ఉత్సాహంతో యువత సందడి**

వినాయకుడి నిమజ్జన ఊరేగింపులో యువత ప్రత్యేక ఉత్సాహం కనబరిచింది. డప్పుల మోతలకు అనుగుణంగా యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. గణపతి బప్పా మోరియా నినాదాలతో సూరారం వీధులు మార్మోగాయి. ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం భక్తుల సహకారంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన వినాయక ఉత్సవాలకు నిమజ్జనంతో ఘనంగా ముగింపు పలికారు.



**ఎల్ బి నగర్ విజయపురి కాలనీ లింగోజిగూడ శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ త్రయంబకేశ్వర దేవాలయం నందు జరిగిన విఘ్నేశ్వర లడ్డును వేలంపాటలో ఎల్బీనగర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీ విగ్నేశ్వర హెయిర్ కటింగ్ సెలూన్ ఓనర్ జంపాల వెంకటేష్ 44,000 వేలకు గణనాథుడి లడ్డును తగ్గించుకున్నారు**

**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

# రజకుల హక్కుల సాధనకై ఐక్యంగా కదలాలి.. యూత్ అధ్యక్షుడు చింతకింది కర్ణాకర్

### 4వ మహాసభను విజయవంతం చేద్దాం: జంగపల్లి ఐలయ్య

### రాయపోలు మండల నూతన కమిటీ నియామకం



**క్రైమ్ మిర్రర్,రాయపోలు:-** రజక కులవృత్తిదారుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నిరంతరం ఉద్యమిస్తోందని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య అన్నారు. రాయపోలు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో త్వరలో సిద్దిపేట జిల్లా లో జరగనున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి 4వ మహాసభకు రజకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు, జంగపల్లి ఐలయ్య జిల్లా యూత్ అధ్యక్షులు చింతకింది కర్ణాకర్ అధ్యక్షతనలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ చిన్నరంగారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దిటి రాజు లు హాజరై మాట్లాడారు... ఐక్యతే మన బలంగా హక్కుల సాధనే మన లక్ష్యంగా రజకుల అభ్యున్నతే మన ధ్యేయంగా సమాజ సంక్షేమం కోసం సమిష్టిగా ముందుకు సాగాలని రాష్ట్ర అధ్యక్షులు, గోపి రజక, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ లు అన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం లో నాలుగో మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నాలుగో మహాసభ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న 26 మండలాల కమిటీలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు ఇప్పటివరకు 4 మండల కమిటీలు పూర్తి చేయడం జరిగిందని జిల్లాలో ఉన్న రజకుల సభ్యులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నాలుగో మహాసభను విజయవంతం చేయాలని వారు అన్నారు..రాయపోల్ మండల నూతన కమిటీ అధ్యక్షులుగా వడ్లకొండ బిక్షపతి ఎల్కల్, యూత్ అధ్యక్షులు చాకలి రాము రాం సాగర్, ఉపాధ్యక్షులుగా చెప్యాల్ స్వామి రాయపోల్, తిమ్మరాజు నరసయ్య వీర్ నగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ కృష్ణ రాయపోల్, ప్రధాన కార్యదర్శిగా పరికిబండ మల్లేశం బేగంపేట, కార్యదర్శిగా నవీన్ రాయపోల్, సంయుక్త కార్యదర్శిగా రాచకొండ రవి అనాజిపూర్, కోశాధికారిగా పీర్లపల్లి సాయికుమార్ చిన్న మసాన్ పల్లి, మండల ఇంచార్జ్ వడ్లకొండ నర్సింలు రామారం, మండల కన్వీనర్ కొట్టాల నర్సింలు వడ్డేపల్లి లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేసి నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రజకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత గణేష్ నిమజ్జన శోభాయాత్రకై పోలీసుల మార్గదర్శకాలు

### డిజేల వినియోగం పూర్తిగా నిషిద్ధం...

### నిబంధనలు ఉల్లంఘన జరగకుండా నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలి

### బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి

**బాలానగర్, సెప్టెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** ఈ నెల 25వ తేదీన జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా భక్తులు, మండప నిర్వాహకులు పలు ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సురక్షితంగా, ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముగిసేందుకు.. భద్రత, పౌర సదుపాయాల పర్యవేక్షణ కోసం సైబరాబాద్ పోలీస్ సుమారు 200 మందిపైగా పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని కోరారు. సైబరాబాద్ పోలీస్, సిఎంసీ, హైడ్రా, టిజిఎస్పీడీసీఎల్, జలమండలి సమన్వయంతో చేపట్టిన నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, సురక్షితంగా ముగిసేందుకు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ దృష్ట్యా నిర్వాహకులకు పోలీసుల ముఖ్యమైన, కీలక మార్గదర్శకాలు చేశారు. మండపాల వద్ద నిర్వహించే అన్నదానాలు, లడ్డూ వేలం, ఇతర కార్యక్రమాలను వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలి. ఉదయం 10' గంటల నుంచి మధ్యాహ్నం 12' గంటల మధ్యలోనే శోభాయాత్రను ప్రారంభించి, ఆలస్యం చేయకుండా అధికారులు నిర్దేశించిన నిమజ్జన ప్రదేశానికి చేరుకోవాలన్నారు. విగ్రహాల తరలింపు మార్గంలో విద్యుత్ వైర్లు, చెట్ల కొమ్మలు లేదా ఇతర అడ్డంకులు ఉంటే ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వాటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శోభాయాత్రలో హైకోర్టు ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. డీజేల వినియోగం పూర్తిగా నిషేధం. ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగకుండా నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. విగ్రహాలను తరలించే వాహనాల కండిషన్‌ను, వాహన ఫిట్‌నెస్ ముందుగానే తనిఖీ చేసుకోవాలన్నారు. చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే వాహనాలు నడిపేందుకు అనుమతించాలన్నారు. ప్రతి విగ్రహం వెంట బాధ్యత కలిగిన నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని. రహదారులపై అనవసరంగా వాహనాలు నిలిపివేయకుండా, సాధారణ ప్రజలకు, ఇతర వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రజల భద్రత కోసం, విస్తృతమైన అత్యవసర ప్రతిస్పందన చర్యలు చేపట్టబడ్డాయని. నీటిలో నిమజ్జన ప్రక్రియను సురక్షితంగా నిర్వహించడానికి, సైబరాబాద్ పోలీస్, హైడ్రా అన్ని ప్రధాన సరస్సుల వద్ద ప్రత్యేక నైపుణ్యం గల ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నిమజ్జనం సమయంలో క్రేన్ కింద ఎవరూ నిలబడటం చేయకూడదు, చెరువులు లేదా ట్యాంక్‌లలోకి ఎవరూ నేరుగా దిగకూడదని సూచించారు. పూజా సామగ్రి, పూలను నీటిలోకి వెళ్లి వేయకుండా నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్త వహించాలన్నారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రదేశంలో ఉండే పోలీసుల సూచనలను కచ్చితంగా పాటించాలని. 25న పెద్ద సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ మత సామరస్యానికి ప్రతీకగా, శాంతియుత వాతావరణంలో, బాధ్యతాయుతంగా వ్యవహరించి, పోలీస్ శాఖకు సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఏసీపీ విజ్ఞప్తి చేశారు.




# తమ్మరలో కొత్త రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

### 3,4 వార్డ్ కౌన్సిలర్లు సుల్తాన్ సుజాత రాంబాబు.వంగూరి గోపి

**కోదాడ సెప్టెంబర్ 23 (క్రైమ్ మిర్రర్):** కోదాడ :తమ్మరలో 3, 4వ వార్డుల్లో కొత్త రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల తో, 3వ వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి, 4వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ సుజాత రాంబాబు ఆధ్వర్యంలో ఆయా వార్డుల్లోని రేషన్ డీలర్ షాపుల వద్ద లబ్ధిదారులకు కొత్త రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సౌకర్యం అందించడంలో భాగంగా కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త రేషన్ స్మార్ట్ కార్డులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు షేక్ సోందు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామినేని నరేష్, పార్టీ పెద్దలు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# భారీ వినాయకుడిని దర్శించుకున్న పీసీసీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్

## మూసాపేటలో ఘనంగా ప్రత్యేక పూజలు.. పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట డివిజన్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం మూసాపేటలోని పెద్ద వినాయకుడిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండపం కమిటీ సభ్యులు తూము వేణు ఆహ్వానం మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తో పాటు తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహేందర్, సమతా నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను నాయకులు సందర్శించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు మండపాల వద్దకు చేరుకుని విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ నాయకుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, సత్యం శ్రీరంగం, ప్రతాప్‌రెడ్డి, కొండలురెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, నాగేశ్వర్‌రావు, నరేష్‌కుమార్, అశోక్ ముదిరాజ్, శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. వినాయక ఉత్సవాల సందర్భంగా కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాలు భక్తులతో సందడిగా మారాయి. నాయకులు, ప్రజాప్రతినిధులు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనడంతో భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. నిర్వాహకులు ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# ఖైతాలాపూర్ డివిజన్‌లో వీధి దీపాల సమస్యపై బీజేపీ నిరసన

## సమస్యలపై నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కారం చూపాలి....వడ్డేపల్లిరాజేశ్వరరావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఖైతాలాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధి దీపాలు సక్రమంగా పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖైతాలాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డివిజన్‌లోని అనేక కాలనీలలో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు అంధకారంలో ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా గణేష్ నిమర్జన కార్యక్రమాల సందర్భంగా వెలుతురు లేక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని రాజేశ్వరరావు



తెలిపారు. అదేవిధంగా చీకటిని ఆసరాగా చేసుకుని ఆకతాయిలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు అవకాశం ఏర్పడుతోందని, మాదకద్రవ్యాలు సేవించి తిరిగే వ్యక్తుల కారణంగా రాత్రివేళల్లో విధులు ముగించుకుని వెళ్లే మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై ప్రజలు ఇప్పటికే పలుమార్లు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడంతో నిరసన చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు అధికారులకు వినతిపత్రం అందజేసి, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలను ఇకపై నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. నిరసన కార్యక్రమానికి స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో పాటు, వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖైతాలాపూర్ డివిజన్ నాయకులు ఐలయ్య యాదవ్, కోడిచెర్ల వినోద్, శేఖర్ గుప్తా, పండుగ రేణుక, జీవన్, ఈ.సాయి ప్రసాద్, శ్రీనివాస్ చారి, శివా చారి, వంశీ నేత, నాని, సితారం, అనిత, కృష్ణ, కిరణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరుతడి పంటల గురించి రైతులకు అవగాహన

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని కుసుమ సముద్రం గ్రామంలో సర్పంచ్ గందె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆరుతడి పంటల గురించి రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం వర్షాలు అనుకున్నంతవరకు పడకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, అందుకు రైతులు ఆరు తడి పంటలను వేసుకొని అధిక దింపరులను సాధించాలని వారు సూచించారు. వరి సాగు కాకుండా అరుతడి పంటలైన వేరుశనగ మొక్కజొన్న పెసరు తదితర చిరుధాన్యాల పండించి రైతులు అధిక లాభాలు పొందాలని అవగాహన కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ పద్మకృష్ణయ్య, మాజీ సర్పంచ్ పులి వెంకటయ్య డేగ కేశవులు నాయకులు దొంగల చెన్నయ్య పులి భగవంతుడు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సాధించిన విద్యార్థిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని గోరిగడ్డ తాండా గ్రామపంచాయతీకి చెందిన అంగూర్ కుమారుడు అని అనే విద్యార్థి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్ అతనిని సన్మానించి శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన విద్యార్థి అని కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో అభినందనీయమని, కుమారుని ఉన్నత చదువులు చదివించిన వారి తల్లిదండ్రిలను కూడా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కనీసం స్ఫూర్తిగా తీసుకొని మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రాజ్యాంగబద్ధంగా ముందుకు రావాలని గోపాల్ నాయక్ పేర్కొన్నారు.

# మట్టి గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

## తొమ్మిది రోజుల పూజల అనంతరం అక్కడే నిమజ్జనం

## పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలిచిన పటేల్‌గూడ వాసులు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 23:** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పూజల అనంతరం అక్కడే నిమజ్జనం చేసి పటేల్‌గూడ వాసులు ఆదర్శంగా నిలిచారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్‌గూడ గ్రామంలో అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల ముగింపు సందర్భంగా భక్తుల సమక్షంలో గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాలకు బదులుగా సహజంగా కలిసిపోయే మట్టి వినాయకులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. మట్టి విగ్రహాలతో నిమజ్జనం చేయడం ద్వారా నీటి వనరులు, ప్రకృతిని కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ.. "మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. పండుగ ఆనందంతో పాటు ప్రకృతి పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. "వినాయకుడి నిమజ్జనం ప్రకృతికి భారంగా కాకుండా.. ప్రకృతిలోనే కలిసిపోయేలా ఉండాలి" అని సూచించారు. ప్రతి ఇంటా మట్టి గణపయ్య: పర్యావరణహిత గణేష్ ఉత్సవాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కుటుంబం, యువజన సంఘం మట్టి విగ్రహాలను ప్రోత్సహిస్తే పర్యావరణ పరిరక్షణకు మరింత దోహదపడుతుందని పేర్కొన్నారు. భక్తి, సంప్రదాయంతో పాటు ప్రకృతిని కాపాడే బాధ్యతను భావితరాలకు అందించాలని అన్నారు. తొమ్మిది రోజుల పూజలకు ముగింపు పలుకుతూ మట్టి వినాయకుడిని అక్కడే నిమజ్జనం చేయడంతో స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# కుల్కచర్ల మండలంలోని సమస్యలు పరిష్కరించాలి

## వికారాబాద్ జిల్లా దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్ చవాన్

## చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రం అందజేత

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని సమస్యలను పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా దిశ కమిటీ సభ్యులు కుల్కచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చవాన్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో బుధవారం జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కుల్కచర్ల మండలం అభివృద్ధి విషయంలో పలు సమస్యల విషయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సమావేశంలో మాట్లాడుతూ కుల్కచర్ల మండలంలో ఉన్న ప్రధాన సమస్యలైనా మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి విజయచంద్ర ఫంక్షన్ హాల్ వరకు అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, పెద్ద గేటు అంబేద్కర్ చౌరస్తా నుంచి చిన్న గేటు వరకు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, అలాగే పరిగి మహబూబ్నగర్ వెళ్లే గణపురం గేటు దగ్గర రోడ్డు మూలమలులో సూచిక బోర్డులు లేనందున ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని అక్కడ సూచిక పోవడం ఏర్పాటు చేయాలని రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఘనపూర్ గేటు నుండి చెల్లాపూర్ వరకు బీటి రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారిందని బీటి రోడ్డు వేయించాలని, మండలంలో ఎక్కడ చూసిన మిషన్ భగీరథ తాగునీరు సరఫరా లేక ఎన్నో సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని మిషన్ భగీరథ పునరుద్ధరించాలని వారు పేర్కొన్నారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సంబంధిత అధికారులను పంపించి సమస్యలు పరిష్కరించాలని వారు తెలిపారు.

# ఆస్తి కోసం తండ్రిపై హత్యాయత్నం

## నిందితుడు శ్రీనివాస్ అరెస్ట్



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండలం లక్ష్మారెడ్డిగూడెం గ్రామంలో ఆస్తి వివాదం నేపథ్యంలో తండ్రిపై హత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కుమారుడు అమ్రోధి శ్రీనివాస్ (35)ను శంకర్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు ఐదు ఎకరాల పూర్వీకుల భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని శ్రీనివాస్ గత మూడేళ్లుగా తల్లిదండ్రులను వేధిస్తున్నట్లు అతని తల్లి అంజమ్మ (65) ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తండ్రి రాములు (70)పై గ్రానైట్ రాయితో దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్సలో భాగంగా తలకు 13 కుట్లు వేశారు.ఘటనపై ఎస్ఐ సురేష్ దర్యాప్తు చేపట్టి శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

**వృద్ధుల రక్షణకు పోలీసుల సూచన**

వృద్ధులు, తల్లిదండ్రులను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని శంకర్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ జి. రుద్వీర్ కుమార్ తెలిపారు. వేధింపులు, బెదిరింపులు, హింస లేదా ఆస్తి విషయంలో అక్రమ జోక్యం ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. -- ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.ఎస్. శంకర్‌పల్లి ఫ్యూచర్ సిటీ కమిషనరేట్

# ఎల్లమ్మబండ నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

## మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చొరవతో ట్రాఫిక్ క్లియర్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా నుండి హౌసింగ్ బోర్డు వెళ్లే ఉషముల్లపూడి ప్రధాన రహదారిలో, ఆల్విన్ కాలనీ ఫేస్-2 నుండి శంషిగూడ వెళ్లే హైటెన్షన్ రోడ్డు నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండడంతో వాహనదారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే అక్కడ సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేసి యూ-టర్న్ ను మూసివేసి ట్రాఫిక్ సాఫీగా సాగేలా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు కి, మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టి గౌడ్, లింగం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ నగర్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు...అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ రాజీవ్ గాంధీ నగర్ లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ వినాయక మండపం వద్ద పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. శ్రీ మానస స్కూల్ అఫ్ డాన్స్ అధినేత్రి, మాస్టర్ శ్రీ టుమాటి ప్రణవిల శిష్య బృందం చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన ఎంతో అద్భుతంగా ఉందని ప్రతి ఒక్కరూ అభినందించారు. కాలనీలో ఇలాంటి చక్కటి సాంస్కృతిక ప్రదర్శనను అందించినందుకు ప్రణవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులందరికీ మెమొంటోలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనివాసులు, మహిళలు నాయకులు, తల్లీతండ్రులు, యువకులు, భక్తులు, టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రామదండు శోభాయాత్ర

**అధిక సంఖ్యలో పాల్గొన్న మున్సిపల్ ప్రజలు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పట్టణంలోని 9వ వార్డులో రామదండు యువసేన ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, అట్టహాసంగా నిర్వహించడం జరిగింది, ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన స్వామివారి నిమజ్జనోత్సవ కార్యక్రమంలో సాయికుమార్ - స్పందన దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర ప్రసాదం అందజేయడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ఐక్యతతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో రామదండు యువసేన సభ్యులు, 9వ వార్డు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా నిమజ్జనానికి బయలుదేరిన గణనాథులు



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా పల్లె పల్లెల్లో పుర వీదులలో ఏర్పాటుచేసినటువంటి విగ్నేశ్వరుని మండపాలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాల పూజారులు వేదమంత్రాలతో పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు మండపాల వద్ద అన్నదానం, భక్తితో భజనలు, పాటలు వివిధ రకాల కార్యక్రమాలు చేశారు. బుధవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా మండల వ్యాప్తంగా ఎంతో ఘనంగా ఉత్సవాలను పండుగ వాతావరణం లో డప్పు వైద్య మేళాలతో కోలాటాల కోలహాలతో డిజె సౌండ్ డ్యాన్సులతో ఆటపాటలతో ఎంతో ఘనంగా నిర్వహించారు.

# పరిగి కాల్లాపూర్ రైతుల భూ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**టిఆర్ఎస్ పార్టీ నాయకులను ఘనంగా సన్మానించిన కాల్లాపూర్ రైతులు**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి మండలం కాల్లాపూర్ గ్రామ రైతుల భూ సమస్యపై చేపట్టిన భూపోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సూచించారు. పరిగి లోని ఆయన నివాసంలో బుధవారం కాలాపూర్ గ్రామ రైతులు మాజీ ఎమ్మెల్యేను టిఆర్ఎస్ పార్టీ నాయకులను వారు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ కాల్లాపూర్ గ్రామస్తులకు, రైతులకు ఎటువంటి సమస్య వచ్చినా ఇకముందు కూడా తన వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. రైతుల హక్కుల కోసం జరిగే పోరాటాలకు టిఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ రవికుమార్, కాలాపూర్ గ్రామ పెద్దలు, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్టోబర్ చివరి నాటికి ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం చేయాలి

**గత సీజన్‌లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి సెప్టెంబర్ 23 క్రైమ్ మిర్రర్:** వనపర్తి జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోళ్లను అక్టోబర్ నెలాఖరులోగా ప్రారంభించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో వరి ధాన్యం కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జిల్లాలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఇన్‌చార్జిలకు రానున్న 10 నుంచి 15 రోజుల్లోగా మండలాల వారీగా పక్కాగా శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని ఆదేశించారు. గత సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా ఎదురైన సమస్యలు ఈసారి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గతంలో అవకతవకలకు పాల్పడిన కొనుగోలు కేంద్రాలవారికి ఈసారి కొనుగోళ్ల బాధ్యతలు అప్పగించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. తేమ కొలిచే యంత్రాలు, బరువు కొలిచే యంత్రాలు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు తదితర సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వినియోగించే తేమ యంత్రాలు, బరువు కొలిచే యంత్రాలు, ఇతర కొలత పరికరాలను రానున్న 15 రోజుల్లోగా తనిఖీ చేసి ధ్రువీకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో హమాలీల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**ధాన్యం నిల్వ సామర్థ్యంపై ముందస్తు చర్యలు**

జిల్లాలో కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన స్థలాలను గుర్తించే ప్రక్రియను పౌరసరఫరాల శాఖ అధికారులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 42 మిల్లులు ధాన్యం కేటాయింపునకు అర్హత కలిగి ఉన్నాయని, ఆయా మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీలతో పాటు అగ్రిమెంట్లను తీసుకునే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం గోడౌన్లలో 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేయడానికి అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అయినప్పటికీ గోడౌన్లలో ధాన్యం నిల్వ చేయడానికి అందుబాటులో ఉన్న స్థలం, వాటి పూర్తి సామర్థ్యంపై సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వకు ఇంకా అవసరమైన అదనపు స్థలాలను గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**లారీలకు తప్పనిసరిగా జీపీఎస్ ఉండాలి**

ధాన్యం రవాణాకు సంబంధించి లారీ కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం తప్పనిసరిగా అవసరమైన వాహనాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కాంట్రాక్టర్లు కనీసం 50 వాహనాలను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని, ఆయా వాహనాలకు అక్టోబర్ 10వ తేదీలోగా జీపీఎస్ పరికరాలను అమర్చాలని స్పష్టం చేశారు. ధాన్యం రవాణాలో ఎలాంటి జాప్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.

**2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అంచనా**

ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో సుమారు 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు సుమారు 450 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, అన్ని విధాలుగా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ట్యాబ్ ఎంట్రీలు, రైతుల వివరాల నమోదు, ధాన్యం తూకం, కొనుగోలు ప్రక్రియ తదితర అంశాల్లో ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రామ మహేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఆంజనేయులు, పౌరసరఫరాల డిఎం హరీష్, డిటిఓ సురేష్, కార్మిక శాఖ అధికారి రవి, మార్కెటింగ్ ఆఫీసర్ పుష్పవతి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పూజలు





మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబరు 23: మిర్యాలగూడ 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాజీ యువసేన ఆధ్వర్యంలో 10వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆయన సందర్శించి విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి భూక్య రాంబాబు, అరుణ దంపతులు కుటుంబసమేతంగా స్థానిక నాయకులు, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి భాస్కర్‌రావును శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన భాస్కర్‌రావు భక్తులకు స్వయంగా వడ్డించారు. వినాయక చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని భాస్కర్‌రావు ఆకాంక్షించారు. ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి. ఇలియాస్‌ఖాన్, సందేశ్, అంజన్‌రాజు, 6వ వార్డు బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు పులిపలుపుల శ్రీనివాస్‌గౌడ్, కోల శ్రీను, అన్నదాన దాత రమావత్ పద్మ, రమావత్ రోజా, రమావత్ తేజు, శివాజీ యువసేన కమిటీ సభ్యులు కావలి వెంకన్న, సురేష్, గౌతం, చిట్టి, భూతరాజు హరీష్, అంగోతు రాజేష్, కళ్యాణ్, మనోజ్, పండు, ముడావత్ మహేష్, విను, అరుణ్, జయప్రకాశ్, శివ, కరణ్‌తేజ్, మధునాయక్, మహేష్‌చారి, మహేష్, యువరాజ్, శశి, లక్ష్మణ్, అరవింద్, సాయి, శ్రీకాంత్, కుమార్, హేమంత్, కిరణ్, చరణ్, కోటిరెడ్డి, అజయ్‌తో పాటు నాయకులు, మహిళలు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# దళిత జర్నలిస్టుల మహాసభల పోస్టర్ ని ఆవిష్కరించిన నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 23: సంగారెడ్డిలో వచ్చే నెల ఏడో తేదీన నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం (డీజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకని ప్రవీణ్, తెలంగాణ రాష్ట్ర డీజెఎఫ్ అధ్యక్షులు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాపాక విజయరాజ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమణి అశోక్, జిల్లా నాయకులు మోహన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. మహాసభల్లో దళిత జర్నలిస్టుల సమస్యలు, హక్కులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు.

# పిడుగు పడి మహిళ మృతి

**మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

**వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**







**వనపర్తి సెప్టెంబర్ 23 క్రైమ్ మిర్రర్:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వరి నాటుతుండగా మహిళల పక్కన పిడుగు పడటంతో కుమ్మరి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం. సూగూరు గ్రామానికి చెందిన మహిళలు పంట పొలాల వద్ద పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఈ క్రమంలో పిడుగు పడటంతో మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో కుమ్మరి లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. కుమ్మరి లక్ష్మి భర్త కుమ్మరి పరుశరాముడు. 8 ఏళ్ల క్రితం జాండీస్తో మరణించడం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. కుమారుడు ధర్మేష్. 18 కూతురు మల్లేశ్వరి 14 సంవత్సరాలు. తల్లి, తండ్రి, లేని అనాధలుగా మిగిలిపోయారు. పిడుగుపాటుకు గాయపడిన. సాకలి అనురాధ, సువర్ణలను .ముగ్గురిని వెంటనే చికిత్స నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అనురాధకు వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు. కుమ్మరి సువర్ణ ను మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారుఊహించని విధంగా పిడుగు పడటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కృష్ణా, రవి, సమాచారం తెలుసుకొని ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన లక్ష్మీ కుమారుడు ధర్మేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.